# హైదరాబాద్ పల్స్

జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...

epaper.hyderabadpulsenews.in



విలేకరులు కావలెను

హైదరాబాద్ పల్స్ జాతీయ తెలుగు దినపత్రిక

"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాడ్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్

- Dr. RAHUL KUMAR 9989834020

- K. Naveen Kumar 94406 53413

www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad



సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 171 | పేజీలు : 08 | సోమవారం | 29-06-2026 | వెల :4/-

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.


## ప్రక్షాళనకు అడ్డుపడితేమూసీలో వేసి తొక్కుతాం

**కాలుష్యంతో ప్రజలు అనుభవిస్తున్న గోస చూస్తున్నాం**

**కలెక్షన్లు, ఎలక్షన్లు, సెలక్షన్లే బీఆర్ఎస్ చేసిన త్యాగాలు**

**భార్యాభర్తల ఫోన్లు విన్నవారిని చెప్పులతో కొట్టాలా? వద్దా?**

**బావ బావమరిది తోడేళ్లలా తెలంగాణపై పడి తిరుగుతున్నారు**

**బీఆర్ఎస్ నేతల ఒంటినిండా విషం.. మూసీ కన్నా కంపు**

**ప్రజా ప్రభుత్వం కావాలా? పాపాల భైరవుడి పాలన కావాలా?**

**2034 వరకు కాంగ్రెస్సే రాష్ట్రంలో అధికారంలో ఉంటుంది**

**నల్లగొండ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**13,006 కోట్లతో హ్యామ్ రోడ్ల పథకానికి కనగల్‌లో శంకుస్థాపన**



నల్లగొండ :మూసీ ప్రక్షాళనకు ఎవరు అడ్డుపడ్డా, ఎన్ని ఆటంకాలు సృష్టించినా తమ ప్రభుత్వం వెనక్కి తగ్గబోదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అడ్డొచ్చిన వారిని మూసీలో వేసి తొక్కి మరీ ప్రక్షాళన చేసి తీరతామని ప్రకటించారు. మూసీ కాలుష్యంతో ప్రజలు ఎంత గోస అనుభవిస్తున్నారో చూస్తున్నామని తెలిపారు. ప్రధాని మోదీ.. సబర్మతి నదిని, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి.. యమునా నదిని ప్రక్షాళన చేసిన దానికంటే గొప్పగా మూసీని ప్రక్షాళించి ప్రపంచ దేశాల నుంచి ఇక్కడకు వచ్చి చూసి వెళ్లేలా తీర్చిదిద్దుతామని చెప్పారు. రోడ్లు, భవనాల శాఖ ద్వారా రూ.13,006.27 కోట్లతో చేపట్టిన హ్యామ్ రోడ్ల పథకానికి ఆదివారం నల్లగొండ జిల్లా కనగల్ వద్ద ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌లతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ పథకానికి సంబంధించి అక్కడ ఏర్పాటు చేసిన పైలాన్‌ను ఆవిష్కరించారు. అక్కడి నుంచి నల్లగొండ జిల్లా కేంద్రానికి చేరుకొని అక్కడ రూ.83 కోట్లతో చేపట్టిన తాగునీటి పథకానికి శంకుస్థాపన చేశారు. అనంతరం పట్టణంలోని ఎన్‌జీ కాలేజీ మైదానంలో జరిగిన బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ.. ప్రతిపక్ష బీఆర్ఎస్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బీజేపీపై విమర్శలు చేశారు. "రెండున్నరేళ్లలో రేవంత్‌రెడ్డి ఏం తెచ్చారు, ఏం చేశారు అని అడుగుతున్నారు. వారికి సవాల్ విసురుతున్నా. పదేళ్ల బీఆర్ఎస్ పాలన, పన్నెండేళ్ల కేంద్రంలోని బీజేపీ పాలన, రెండున్నరేళ్ల మా ప్రజాపాలనపై అసెంబ్లీ, మండలి ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ప్రత్యేకంగా చర్చిద్దాం. తెలంగాణ ప్రజలకు ఎవరం ఏం చేశామో తేలుద్దాం" అని సీఎం రేవంత్ సవాల్ విసిరారు.

## దమ్ముంటే ముందస్తు ఎన్నికలకు రా!

సిద్ధిపేట "ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి చేవ ఉంటే, దమ్ముంటే ఇప్పుడే అసెంబ్లీని రద్దు చేసి ముందస్తు ఎన్నికలకు రావాలి. ఎవరి సత్తా ఏమిటో ప్రజాక్షేత్రంలోనే చూసుకుందాం" అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు సవాల్ విసిరారు. సీఎం హోదాలో ఉండి పాలన గాలికొదిలేసి, తన ఎత్తు, రూపం గురించి దిగజారి మాట్లాడటం రేవంత్‌రెడ్డికే చెల్లిందని మండిపడ్డారు. హరీశ్‌రావు ఆదివారం సిద్దిపేటలో జరిగిన బూత్ స్థాయి ఏజెంట్ల సమావేశంలో మాట్లాడారు. నల్లగొండ సభలో సీఎం చేసిన వ్యాఖ్యలపై ఆయన ఘాటుగా స్పందించారు. కర్ణాటకలో ముగ్గురు సీఎంల మీటింగ్‌పై, కృష్ణా-గోదావరి జలాల్లో తెలంగాణ హక్కుల రక్షణపై నేను ప్రశ్నిస్తే.. రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పలేక నల్లగొండ వెళ్లి పరుష పదజాలంతో తిడుతూ తప్పించుకుంటున్నారని ధ్వజమెత్తారు. తాను, జగదీశ్‌రెడ్డి పొట్టిగా ఉన్నా ప్రజలకు సేవ చేయడంలో పొడుగ్గానే ఉన్నామని, రేవంత్ బుద్ధి, ఆలోచనలు పొట్టివి కాబట్టే అలా మాట్లాడుతున్నారని విమర్శించారు



## ఉద్యమకారులందరికీ న్యాయం



హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పని చేసిన తొలిదశ , మలిదశ ఉద్యమకారులతోపాటు ఉద్యమంలో పాల్గొన్న చివరి ఉద్యమకారుని వరకు న్యాయం చేసేందుకు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. ఇందిరాపార్కు ధర్నా చౌక్ వద్ద తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి అధ్యక్షతన ఆదివారం తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి జూపల్లి కృష్ణారావు,. ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తరువాత కేసీఆర్ రాష్ట్ర సాధనలో పాల్గొన్న ఉద్యమకారులను, ప్రాణ త్యాగం చేసిన వారిని విస్మరించి ఎన్నికల్లో ఓడిపోయిన తన కూతురు కవితకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చారన్నారు. బీఆర్ఎస్ ఉద్యమకారులను మోసం చేసిందన్నారు. కేసీఆర్ హయాంలో ఆయన కుటుంబసభ్యులకు మాత్రమే న్యాయం జరిగిందన్నారు. కాంట్రాక్టులను ఆంధ్ర పెట్టుబడిదారులకు అప్పగించి ఆస్తులను పెంచుకున్నారని ఆరోపించారు. ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయడానికి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఉద్యమకారుడి వివరాలు సేకరించి వారిని గుర్తించేందుకు ఆ కమిటీ పనిచేస్తుందని చెప్పారు. ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల ఇంటి స్థలాన్ని ఇవ్వడానికి ప్రతిపాదనలు తయారు చేస్తున్నట్లు తెలిపారు.

## 'కాళేశ్వరం'తో కొల్లగొట్టారు

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

రాష్ట్రంలో గత (కేసీఆర్) సర్కారు కాళేశ్వరం ప్రాజెక్టును ఏటీఎంలా వాడుకుందని.. మేడిగడ్డ పేరుతో ప్రజల సొమ్ము నీళ్లపాలు చేసిందని.. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ఆరోపించారు. ప్రజల కష్టార్జితాన్ని భారీగా దుర్వినియోగం చేసిందని దుయ్యబట్టారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కాళేశ్వరం అవినీతిని కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తోందని ధ్వజమెత్తారు. అవినీతిపరుల నల్ల ముఖాన్ని తాము బయటికి తెస్తామని.. కాళేశ్వరం దోషులకు శిక్ష పడేంతవరకూ తమ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర పర్యటనకు వచ్చిన నితిన్ నబీన్.. ఆదివారం ఎగ్జిబిషన్ మైదానంలో నిర్వహించిన బీజేపీ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ ప్రజల మద్దతుతో రాష్ట్రంలో ప్రత్యామ్నాయ శక్తిగా బీజేపీ ఎదుగుతోందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో ప్రజలు బీజేపీని గెలిపించేందుకు సిద్ధమవుతున్నారని ధీమా వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతిని మొదటి నుంచి చివరి వరకు ఎదిరించి పోరాడింది భారతీయ జనతా పార్టీయేనని.. కానీ కొన్ని పొరపాట్ల వలన ప్రజలు కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. ఏటా రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని అబద్ధపు హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. రాష్ట్ర యువతను మోసం చేసిందని నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ చేసిన ఈ మోసాన్ని.. బీజేపీ యువ కార్యకర్తలు ప్రజలకు బలంగా వివరించాలన్నారు. రాష్ట్రంలో ప్రతి బీజేపీ కార్యకర్తా 2028 అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా సన్నద్ధం కావాలని నితిన్ నబీన్ పిలుపునిచ్చారు. ప్రతి ఇంటికీ వెళ్లాలని.. ప్రతి కుటుంబాన్నీ చేరుకోవాలని.. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, పార్టీ విధానాలను వివరించాలని సూచించారు. అలాగే.. ప్రతి ఓటరునూ సంప్రదించాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరూ ఓటరు జాబితాలో నమోదయ్యేలా కృషి చేయాలని చెప్పారు. కేంద్ర పథకాల లబ్ధిదారులందరినీ కలుసుకుని వారి సమస్యలు తెలుసుకోవాలన్నారు.



సమాజంలోని ప్రతి వర్గంతో అనుబంధం పెంచుకోవాలని.. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని సూచించారు. "త్వరలో జీహెచ్‌ఎంసీతో పాటు ఇతర స్థానిక సంస్థల ఎన్నికలు జరగబోతున్నాయి. భాగ్యనగరాన్ని సరైన దిశలో నడిపించగలిగేది, ప్రజల ఆశలను నెరవేర్చగలిగేది బీజేపీ మాత్రమే. భాగ్యనగర భవిష్యత్తును మార్చాలంటే మనం ప్రజల మధ్యకు మరింత బలంగా వెళ్లాలి" అన్నారు. రాబోయే ఎన్నికల్లో కమలం గుర్తుతో పోటీ చేసే ప్రతి అభ్యర్థినీ గెలిపించాలన్నారు.

**అక్కడిలాగానే ఇక్కడా..**

రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ మండలం ఊట్‌పల్లిలో బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన నితిన్ నబీన్.. పశ్చిమబెంగాల్ తరహాలోనే ఈసారి తెలంగాణలోనూ అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా వర్చువల్ విధానంలో తొమ్మిది జిల్లాల్లో పార్టీ కార్యాలయాలను ఆయన ప్రారంభించారు. బీజేపీ ఆవిర్భావ సమయంలో దేశవ్యాప్తంగా గెలుచుకున్న రెండు సీట్లలో ఒకటి తెలంగాణ నుంచి ఉండటం ఎంతో గర్వకారణమన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కారు వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పలు రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలోకి రావడంలో కీలక పాత్ర పోషిస్తున్న పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్ తెలంగాణలోనూ వ్యూహాలు రచిస్తారని వెల్లడించారు. కాగా.. రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ చైర్మన్, సీనియర్ బీజేపీ నాయకుడు వకుళాభరణం కృష్ణ మోహన్ రావు రచించిన రెండు గ్రంథాలను నితిన్ నబీన్ ఆవిష్కరించారు. వాటిలో ఒకటి.. "శ్రీ నరేంద్ర మోదీ: భారత్‌ను విశ్వవేదికపై నిలిపిన మహానాయకుడు" అనే 600 పేజీల త్రిభాషా (తెలుగు-హిందీ-ఆంగ్లం) గ్రంథం కాగా.. మరొకటి "అంత్యోదయం నుంచి వికసిత భారత్" పేరుతో విడుదలైన 500 పేజీల గ్రంథం. విద్యార్థులు, పరిశోధకులు, ప్రజాప్రతినిధులు, విధాన రూపకర్తలు, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు, సాధారణ పాఠకులకు ఇవి విలువైన ప్రామాణిక సమాచార గ్రంథాలుగా ఉపయోగపడతాయని నబీన్ కొనియాడారు. కాగా మోదీ నాయకత్వం, కేంద్ర ప్రభుత్వ ప్రధాన కార్యక్రమాల గురించి.. సమగ్ర సమాచారం, విశ్లేషణతో ప్రజలకు అందించాలనే లక్ష్యంతోనే ఈ గ్రంథాలను రచించినట్లు వకుళాభరణం కృష్ణ మోహన్ రావు తెలిపారు.

## స్పీకర్ ధృతరాష్ట్రుడు అయ్యారు

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ధృతరాష్ట్రుడు అయ్యారని, ధుర్యోధనుడు సీఎం రేవంత్ రెడ్డి చేసే దుర్మార్గాలు ఆయనకు కనబడడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. పుత్ర ప్రేమతో ఆయన కళ్లు మూసుకుపోయాయని అన్నారు. పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించారని, ఒకరైతే పార్టీ మారి కాంగ్రెస్ బీ ఫారం మీద పార్లమెంట్‌కు కూడా పోటీ చేశారని, ఇవన్నీ స్పీకర్‌కు కనిపించడం లేదన్నారు. చివరకు ఆయనకు వికారాబాద్ రోడ్లపై ఉన్న గుంతలు కూడా కనిపించడం లేదని వ్యాఖ్యానించారు. ఆదివారం స్థానిక గౌలీకార్ నర్సింగ్ ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు, 'సర్' ప్రక్రియపై నిర్వహించిన నియోజకవర్గస్థాయి పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. శిశుపాలుడి వంద తప్పులను శ్రీకృష్ణుడు లెక్కపెట్టినట్లు కాంగ్రెస్ వాళ్ల తప్పులను కూడా లెక్కపెడుతున్నామని, టైం దగ్గర పడిందని, వారి ఖేల్ ఖతమ్, దుకాణం బంద్ అయ్యే రోజులు ఎంతో దూరంలో లేవన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి రావడం గ్యారెంటీ అని, 2028 నవంబర్, డిసెంబర్ నెలల్లో మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం పక్కా అని చెప్పారు.



# టూత్ సెన్సిటివిటీ అధికంగా ఉందా.. అయితే ఈ ఇంటి చిట్కాలను పాటించండి..


దంతాల సున్నితత్వం (టూత్ సెన్సిటివిటీ) చాలా మందిని ఇబ్బంది పెట్టే సాధారణ సమస్య. వేడి టీ, చల్లని ఐస్‌క్రీమ్ లేదా పుల్లని ఆహారం తీసుకున్నప్పుడు దంతాలలో ఒక్కసారిగా గుచ్చినట్టు నొప్పి అనిపించడం దీని ప్రధాన లక్షణం. దంతాలపై ఉండే ఎనామెల్ పొర దెబ్బతినడం వల్ల లోపలి డెంటిన్ బయటపడితే ఈ సమస్య ఏర్పడుతుంది. అమెరికన్ డెంటల్ అసోసియేషన్ జర్నల్ ప్రకారం ప్రతి ఎనిమిది మంది పెద్దల్లో ఒకరు ఈ సమస్యతో బాధపడుతున్నట్లు వెల్లడైంది. దంతాలను గట్టిగా లేదా ఎక్కువ ఒత్తిడితో బ్రష్ చేయడం, అధికంగా ఆమ్ల గుణాలు ఉన్న ఆహారాలు, పానీయాలను తీసుకోవడం, దంతాలను రాత్రిపూట రుద్దకపోవడం, పాత ఫిల్లింగ్స్ దెబ్బతినడం, దంత క్షయం లేదా కొన్ని దంత చికిత్సల తర్వాత కూడా టూత్ సెన్సిటివిటీ కనిపిస్తుంది. టూత్ సెన్సిటివిటీ నుంచి ఉపశమనం పొందేందుకు ఉప్పునీరు ఉపయోగకరంగా ఉంటుంది. ఇది నోటిలో పీహెచ్ సమతుల్యతను కాపాడి హానికర బ్యాక్టీరియా పెరుగుదలను అడ్డుకుంటుంది. అంతేకాకుండా సహజ యాంటీ సెప్టిక్‌గా పనిచేసి నొప్పిని తగ్గించడంలో సహాయపడుతుంది. గోరువెచ్చని నీటిలో రెండు టీ స్పూన్ల ఉప్పు కలిపి రోజుకు రెండు సార్లు పుక్కిలించడం వల్ల సున్నితత్వం, నొప్పి తగ్గే అవకాశం ఉంటుంది.

జామ ఆకులు, వెల్లుల్లి..

జామ ఆకులు కూడా ఈ సమస్యకు సహజ పరిష్కారంగా ఉపయోగపడతాయి. వీటిలో క్వెర్సెటిన్, కాంఫెరాల్, రుటిన్ వంటి ఫ్లేవనాయిడ్లు ఉండి వాపులను తగ్గించడంలో సహాయపడతాయి. రెండు నుంచి మూడు నిమిషాల పాటు కొన్ని జామ ఆకులను నమిలి ఉమ్మేయవచ్చు. లేదా నాలుగు నుంచి ఐదు ఆకులను నీటిలో మరిగించి కొద్దిగా ఉప్పు కలిపి మౌత్‌వాష్‌గా ఉపయోగించవచ్చు. వెల్లుల్లిలో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు నోటి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. అలాగే ఇది సహజ నొప్పి నివారిణిగా కూడా పనిచేస్తుంది. రెండు లేదా మూడు వెల్లుల్లి రెబ్బలను కొద్దిగా నీరు, అర టీ స్పూన్ ఉప్పుతో కలిపి పేస్ట్‌గా తయారు చేసి ప్రభావిత దంతంపై కొన్ని నిమిషాలు ఉంచాలి. అనంతరం గోరువెచ్చని ఉప్పునీటితో నోరు కడుక్కోవాలి. లవంగ నూనెను దంతాల నొప్పిని తగ్గించడంలో చాలా కాలంగా ఉపయోగిస్తున్నారు. ఇందులో ఉండే క్రిమినాశక, వాపు నిరోధక, నొప్పిని తగ్గించే గుణాలు దంతాల సున్నితత్వాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. ఒక చుక్క లవంగ నూనెను కొబ్బరి లేదా బాదం నూనెలో కలిపి ప్రభావిత ప్రాంతంలో రాయడం ద్వారా ఉపశమనం పొందవచ్చు. కొద్దిసేపటి తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేయాలి.

ఉల్లిపాయలు..

ఉల్లిపాయలో ఉండే క్వెర్సెటిన్ అనే ఫ్లేవనాయిడ్ వాపును తగ్గించి నొప్పిని ఉపశమింపజేస్తుంది. అలాగే దీని యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ మైక్రోబియల్ గుణాలు నోటిలోని హానికర బ్యాక్టీరియాను తగ్గించడంలో సహాయపడతాయి. చిన్న ఉల్లిపాయ ముక్కను ప్రభావిత ప్రాంతంలో ఐదు నిమిషాల పాటు ఉంచి, తర్వాత ఉప్పునీటితో నోరు కడుక్కోవడం మంచిది. అయితే ఈ సహజ చిట్కాలు తాత్కాలిక ఉపశమనం ఇవ్వగలిగినా, నొప్పి ఎక్కువకాలం కొనసాగితే లేదా చిగుళ్ల నుంచి రక్తస్రావం వంటి సమస్యలు ఉంటే తప్పనిసరిగా దంత వైద్యుడిని సంప్రదించడం అవసరమని నిపుణులు చెబుతున్నారు.



## ప్రోటీన్లు ఉండే ఆహారాలను రోజూ తింటే ఎన్నో లాభాలు..

# ఏయే ఆహారాలు మేలు చేస్తాయంటే..



బరువు తగ్గాలనుకునే వారికి అధిక ప్రోటీన్ ఆహారం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అనేక అధ్యయనాలు సూచిస్తున్నాయి. ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారం ఆకలిని తగ్గించడమే కాకుండా ఎక్కువసేపు కడుపు నిండిన భావనను కలిగిస్తుంది. అంతేకాకుండా శరీరం రోజులో ఖర్చు చేసే కేలరీల సంఖ్యను పెంచడంలోనూ సహాయపడుతుంది. దీని వల్ల శరీరంలోని కొవ్వు తగ్గి కండరాల దృఢత్వం పెరుగుతుంది. ముఖ్యంగా దీర్ఘకాలం పాటు అధిక ప్రోటీన్ ఆహారాన్ని కొనసాగించే వారిలో తిరిగి బరువు పెరిగే అవకాశాలు తక్కువగా ఉంటాయని పరిశోధనలు చెబుతున్నాయి. వే ప్రోటీన్ బరువు తగ్గడంలో ప్రముఖ పాత్ర పోషించే ప్రోటీన్లలో ఒకటి. పాల నుంచి లభించే ఈ ప్రోటీన్ త్వరగా కడుపు నిండిన భావనను కలిగిస్తుంది. ఇతర ప్రోటీన్ మూలాలతో పోలిస్తే ఆకలిని సమర్థంగా నియంత్రిస్తుందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. అలాగే శరీర నిర్మాణాన్ని మెరుగుపరచడంలోనూ ఇది సహాయపడుతుంది.

బరువు తగ్గడంలో..

ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారాలు కూడా బరువు తగ్గడంలో కీలక పాత్ర పోషిస్తాయి. గుడ్లు, చికెన్, చేపలు, పాలు, పనీర్, చీజ్, పప్పుధాన్యాలు, క్వినోవా, నట్స్ వంటి ఆహారాలు ఎక్కువసేపు ఆకలి వేయకుండా చేసి రోజంతా అనవసరంగా తినాలనే కోరికను తగ్గిస్తాయి. సోయా ప్రోటీన్ కూడా బరువు నియంత్రణలో సహాయపడే మొక్కల ఆధారిత ప్రోటీన్‌గా గుర్తింపు పొందింది. సోయాబీన్స్ నుంచి తయారయ్యే ఈ ప్రోటీన్‌లో శరీరానికి అవసరమైన ముఖ్యమైన అమైనో ఆమ్లాలు ఉంటాయి. అయితే బరువు తగ్గడంలో దీని ప్రభావాన్ని పూర్తిగా నిర్ధారించే బలమైన శాస్త్రీయ ఆధారాలు ఇంకా పరిమితంగానే ఉన్నాయి. కేసిన్ ప్రోటీన్ కూడా పాల నుంచే లభించే మరో ముఖ్యమైన ప్రోటీన్. ఇది నెమ్మదిగా జీర్ణమవడం వల్ల ఎక్కువసేపు కడుపు నిండిన భావన కలుగుతుంది. అందువల్ల తరచూ ఆకలి వేయకుండా ఉండటంతో బరువు తగ్గడంలో సహాయపడుతుంది.

ఆకలి నియంత్రణకు..

బఠానీ ప్రోటీన్ లేదా పీ ప్రోటీన్‌లో కూడా శరీరానికి అవసరమైన అమైనో ఆమ్లాలు ఉంటాయి. ఇవి తృప్తి భావనను పెంచి ఎక్కువసేపు ఆకలిని నియంత్రిస్తాయి. అలాగే శరీర నిర్మాణాన్ని మెరుగుపరచడంలోనూ కొంత మేర ప్రయోజనం కలిగిస్తాయి. రైస్ ప్రోటీన్ మరో మొక్కల ఆధారిత ప్రోటీన్. ఇందులో అన్ని అవసరమైన అమైనో ఆమ్లాలు లేకపోయినా, సాధారణంగా పీ ప్రోటీన్‌తో కలిపి ఉపయోగిస్తారు. ఇది శరీరంలోని కొవ్వును తగ్గించి కండరాల పరిమాణాన్ని పెంచడంలో తోడ్పడుతుంది. హెంప్ ప్రోటీన్‌లో ఒమెగా-3 కొవ్వు ఆమ్లాలు, పీచుపదార్థం సమృద్ధిగా ఉంటాయి. అయితే ఇందులో అన్ని అవసరమైన అమైనో ఆమ్లాలు లేకపోవడం వల్ల దీనిని పూర్తి ప్రోటీన్‌గా పరిగణించరు. అయినప్పటికీ సమతుల ఆహారంలో భాగంగా తీసుకుంటే ప్రయోజనకరంగా ఉంటుంది.

ప్రోటీన్ మాత్రమే కాదు..

బోన్ బ్రోత్ ప్రోటీన్ జంతువుల ఎముకలను నీటిలో మరిగించడం ద్వారా తయారవుతుంది. ఈ ప్రక్రియలో ఎముకలలోని కొన్ని పోషకాలు ద్రవంలోకి వస్తాయి. అయితే ఇది కూడా పూర్తి ప్రోటీన్ కాదు. అయినప్పటికీ కొందరు దీనిని ప్రోటీన్ సప్లిమెంట్‌గా వినియోగిస్తారు. అయితే బరువు తగ్గడానికి కేవలం ప్రోటీన్ మాత్రమే సరిపోదు. సమతుల ఆహారం, క్రమమైన వ్యాయామం, తగినంత నిద్ర, ఆరోగ్యకర జీవనశైలి కూడా సమానంగా అవసరం. అధిక ప్రోటీన్ ఆహారం తీసుకునే ముందు వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని నిపుణుల సలహా తీసుకోవడం మంచిది.

# అరటి ఆకులపై భోజనం చేయడం రుచికరం, ఆరోగ్యకరం..

అరటి ఆకుపై భోజనం చేయడం భారతీయ సంప్రదాయంలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంటుంది. ముఖ్యంగా దక్షిణ భారతదేశంలో పండుగలు, శుభకార్యాలు, కుటుంబ వేడుకల సమయంలో అరటి ఆకులపై ఆహారం వడ్డించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఇది కేవలం సంప్రదాయం మాత్రమే కాకుండా ఆరోగ్యపరంగా కూడా అనేక ప్రయోజనాలను అందిస్తుందని నిపుణులు చెబుతున్నారు. అందుకే ఇప్పటికీ ఓనమ్ సద్య వంటి ప్రత్యేక విందులను అరటి ఆకులపై వడ్డించే పద్ధతి కొనసాగుతోంది. అరటి ఆకుల్లో సహజంగా పాలీఫినాల్స్ అనే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి గ్రీన్ టీతోపాటు అనేక మొక్కల ఆధారిత ఆహారాల్లో కనిపించే పోషక పదార్థాలు. వేడి ఆహారాన్ని అరటి ఆకుపై వడ్డించినప్పుడు ఈ పాలీఫినాల్స్ కొంతమేర ఆహారంలోకి చేరే అవకాశం ఉందని భావిస్తారు. ఇవి శరీరాన్ని ఆక్సీకరణ ఒత్తిడి నుంచి రక్షించడంలో సహాయపడటంతోపాటు జీవనశైలి సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో కూడా ఉపయోగపడతాయి.

పర్యావరణ హితం..

అరటి ఆకులపై భోజనం చేయడం అత్యంత తక్కువ ఖర్చుతో కూడుకున్న పద్ధతిగా చెప్పవచ్చు. పెద్ద ఎత్తున పాత్రలను కొనుగోలు చేయాల్సిన అవసరం ఉండదు. ఆకులను శుభ్రంగా కడిగి నేరుగా ఉపయోగించవచ్చు. దీంతో పెద్ద కార్యక్రమాల్లో కూడా ఖర్చును తగ్గించుకోవచ్చు. పర్యావరణ పరిరక్షణ పరంగా కూడా అరటి ఆకులు ఉత్తమ ప్రత్యామ్నాయంగా నిలుస్తాయి. ప్లాస్టిక్ డిస్పోజబుల్ ప్లేట్లతో పోలిస్తే ఇవి పూర్తిగా సహజసిద్ధంగా కరిగిపోతాయి. ప్లాస్టిక్ వ్యర్థాలు పర్యావరణానికి హాని కలిగిస్తుండగా, అరటి ఆకులు ఎలాంటి కాలుష్యాన్ని సృష్టించవు. అంతేకాకుండా పాత్రలు కడగడానికి ఉపయోగించే రసాయనాల అవసరం కూడా తగ్గుతుంది.



ప్రత్యేక రుచి, పరిశుభ్రత..

పరిశుభ్రత పరంగా కూడా అరటి ఆకులకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుంది. సాధారణ పాత్రలను సబ్బుతో కడిగిన తర్వాత కూడా కొన్నిసార్లు రసాయన అవశేషాలు మిగిలిపోయే అవకాశం ఉంటుంది. అయితే అరటి ఆకులను నీటితో శుభ్రం చేసిన తర్వాత నేరుగా ఉపయోగించవచ్చు. వీటి ఉపరితలంపై ఉండే సహజమైన మైనపు పొర దుమ్ము, ధూళి సులభంగా అంటకుండా చేస్తుంది. అంతేకాకుండా అరటి ఆకులపై వడ్డించిన ఆహారానికి స్వల్పమైన సహజ సువాసన, ప్రత్యేక రుచి కూడా వస్తుంది. అందువల్ల భోజనం మరింత రుచికరంగా అనిపిస్తుంది. ఆరోగ్యం, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, సంప్రదాయం వంటి అనేక అంశాలను కలగలిపిన అరటి ఆకుపై భోజనం చేసే పద్ధతి ఇప్పటికీ భారతీయ సంస్కృతిలో ప్రత్యేకతను నిలబెట్టుకుంటోంది.

## జుట్టు రాలిపోయే సమస్య ఉన్నవారికి మేలు చేసే ఆయుర్వేద మూలికలు ఇవే.. ఎలా వాడాలంటే..



జుట్టు రాలిపోవడం ప్రస్తుతం చాలా మందిని వేధిస్తున్న సాధారణ సమస్యగా మారింది. మార్కెట్లో లభించే అనేక హెయిర్ ట్రీట్‌మెంట్లు ఉపయోగించినప్పటికీ ఆశించిన ఫలితాలు రాకపోతే, సహజ పద్ధతుల వైపు మొగ్గు చూపడం మంచిదని ఆయుర్వేదం సూచిస్తోంది. ఆయుర్వేదం ప్రకారం శరీరంలో పిత్త దోషం పెరగడం వల్ల జుట్టు రాలే సమస్య ఎక్కువవుతుంది. శరీరంలో అధిక వేడి, ఒత్తిడి, అసమతుల్య జీవనశైలి కారణంగా జుట్టు బలహీనపడుతుంది. ఈ నేపథ్యంలో కొన్ని సహజ మూలికలు, నూనెలు జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయని చెబుతున్నారు. పిత్త దోషాన్ని నియంత్రించేందుకు ధూమపానం, మద్యం, అధికంగా కాఫీ, టీ సేవించడం తగ్గించాలి. అలాగే పుల్లని ఆహారాలను పరిమితంగా తీసుకోవడం, తగినంత నిద్రపోవడం, ఒత్తిడిని తగ్గించుకోవడం ద్వారా జుట్టు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ఆయుర్వేద నిపుణులు సూచిస్తున్నారు.

జోజోబా ఆయిల్, అశ్వగంధ..

జోజోబా ఆయిల్ జుట్టు సంరక్షణలో ప్రముఖ స్థానాన్ని సంపాదించుకుంది. ఇది తలకు పోషణ అందించి జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడంలో సహాయపడుతుంది. క్రమం తప్పకుండా జోజోబా ఆయిల్‌తో తలకు మసాజ్ చేయడం వల్ల ఒత్తిడి తగ్గి, నిద్ర నాణ్యత మెరుగుపడటంతోపాటు జుట్టు మూలాలు బలపడతాయి. అశ్వగంధ పిత్త దోషాన్ని సమతుల్యం చేసే ముఖ్యమైన ఔషధ మూలికగా గుర్తింపు పొందింది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు జుట్టు రాలడాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. అలాగే శరీర రోగనిరోధక శక్తిని పెంచడంతోపాటు శరీరంలోని వ్యర్థాలను తొలగించడంలో కూడా ఉపయోగపడుతుంది. ఉసిరికాయను జుట్టు ఆరోగ్యానికి అత్యంత ప్రయోజనకరమైన సహజ పదార్థంగా భావిస్తారు. ఇందులో విటమిన్-సి, యాంటీ ఆక్సిడెంట్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉంటాయి. ఉసిరి పొడిని మెంతుల పొడి, బ్రాహ్మి పొడితో కలిపి పెరుగులో మిశ్రమంగా తయారు చేసి జుట్టుకు ప్యాక్‌లా వేసుకోవచ్చు. గంటకు పైగా ఉంచి తేలికపాటి షాంపూతో కడిగితే జుట్టు మెత్తగా మారడమే కాకుండా తెల్లజుట్టు సమస్య కూడా తగ్గే అవకాశం ఉంటుంది.

జటమాంసి, బాదంనూనె..

జటమాంసి అనేక హెయిర్ టానిక్‌లలో ఉపయోగించే మూలిక. ఇది యాంటీ ఫంగల్ లక్షణాలను కలిగి ఉండి జుట్టు మూలాలను పునరుజ్జీవింపజేయడంలో సహాయపడుతుంది. తల చర్మంపై వచ్చే ఇన్ఫెక్షన్లను తగ్గించడంలో కూడా ఉపయోగపడుతుంది. బాదం నూనెలో జటమాంసి వేరును కలిపి తయారు చేసిన మిశ్రమాన్ని ఉపయోగించడం వల్ల జుట్టు మెరుస్తూ, బలంగా మారుతుంది. చుండ్రు, తల చర్మ ఇన్ఫెక్షన్లు కూడా జుట్టు రాలడానికి ప్రధాన కారణాల్లో ఒకటి. వేపలో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఈ సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయి. ఒక కప్పు వేప ఆకులను నీటిలో మరిగించి, ఆ నీటిని వడకట్టి షాంపూ చేసిన తర్వాత తలకు పోస్తే చుండ్రు తగ్గి జుట్టు రాలడం కూడా తగ్గుతుంది. వేప నూనెతో మసాజ్ చేయడం కూడా ప్రయోజనకరంగా ఉంటుంది.

భృంగరాజ్..

భృంగరాజ్‌ను ఆయుర్వేదంలో మూలికల రాజుగా పరిగణిస్తారు. ఇది జుట్టు మళ్లీ పెరగడానికి తోడ్పడుతుంది. భృంగరాజ్ హెయిర్ మాస్క్‌ను జుట్టుకు అప్లై చేయడం లేదా భృంగరాజ్ నూనెతో తలకు మసాజ్ చేసి రాత్రంతా ఉంచడం వల్ల జుట్టు కుదుళ్లు బలపడటంతోపాటు జుట్టు మరింత మెరిసేలా మారుతుంది. జుట్టు రాలడానికి పోషకాహార లోపాలు, హార్మోన్ల అసమతుల్యత, థైరాయిడ్ సమస్యలు, ఒత్తిడి వంటి అనేక కారణాలు ఉంటాయి. కాబట్టి సమస్య ఎక్కువకాలం కొనసాగితే వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది.

# పోలియో రహిత భువనగిరి మన లక్ష్యం....

**చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేసిన మున్సిపల్ చైర్మన్**

**భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 28, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** భువనగిరి పట్టణంలోని వివిధ వార్డుల్లో పల్స్ పోలియో కార్యక్రమం శనివారం అత్యంత ఉత్సాహంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి భువనగిరి పట్టణ మున్సిపల్ చైర్మన్ శ్రీమతి తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ 35, 10, 18 వ తదితర వార్డుల్లో ఉన్న పోలియో వ్యాక్సినేషన్ కేంద్రాలను సందర్శించారు. ప్రతి కేంద్రంలోనూ 5 సంవత్సరాల లోపు చిన్నారులకు చైర్మన్ స్వయంగా పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ మాట్లాడుతూ... “పోలియో వ్యాధి శాశ్వత వైకల్యానికి కారణమవుతుంది. దీన్ని పూర్తిగా రూపుమాపడమే మనందరి ధ్యేయం. ప్రతి ఇంట్లోని 5 సంవత్సరాల లోపు బిడ్డకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి. ఏ ఒక్క పిల్లవాడు కూడా మిగిలిపోకూడదు. భువనగిరిని 100 శాతం పోలియో రహిత పట్టణంగా చేయడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలందరూ కలిసికట్టుగా పనిచేయాలి” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ తంగళ్ళ పల్లి రవి కుమార్, స్థానిక కౌన్సిలర్లు పాశం అమర్, బింగి నరేష్, యాస్మిన్, స్థానిక నాయకులు పలువురు మహిళలు, చిన్నారులు, పోలియో నిర్వహణ సిబ్బంది, ఎఎన్ఎం లు, ఆశా వర్కర్లు, మున్సిపల్ సిబ్బంది ఉత్సాహంగా



పాల్గొన్నారు. కౌన్సిలర్లు, స్థానిక నాయకులు కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చివరగా చైర్మన్ సిబ్బంది కృషిని అభినందించి, మరిన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు

# యాదాద్రి పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో 2వ రోజు రిలే నిరహార దీక్ష.....

**కొండపైన వర్తక సంఘాన్ని రద్దు చేసి వాటిని వెంటనే టెండర్ వేయాలి....**

**స్వామివారి దేవస్థానం అభివృద్ధిలో భాగంగా ఆస్తులు కోల్పోయిన వారికి న్యాయం చేయాలి.....**

**గతంలో కేవలం 30, 40 షాపులే...ఇప్పుడు 114 షాపులు...**

**దేవస్థానం అభివృద్ధిలో భాగంగా వీళ్ల ఆస్తులు కోల్పోలేదు వీళ్లకు షాపులు ఎలా కేటాయిస్తారు...**

**రాజకీయ, అధికార బలంతో ఇష్టం వచ్చిన విధంగా ఈ షాపులను కేటాయిస్తున్నారు....**

**కొత్తవారికి టెండర్లు వేసే అవకాశం ఇవ్వకుండా చేస్తున్న వర్తక సంఘాన్ని తక్షణమే రద్దు చేయాలి...**

హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 28, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : యాదాద్రి పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట కొండపైన వర్తక సంఘాన్ని రద్దు చేసి వాటిని వెంటనే కొత్త టెండర్ వేయాలని కోరుతు యాదగిరిగుట్ట పట్టణంలో అంబేద్కర్ విగ్రహం ముందు ఆదివారం



2వ రోజు రిలే నిరహార దీక్ష కోనసాగించారు. ఈ సందర్భంగా పరిరక్షణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ...ఎన్నో ఏళ్లుగా అతి తక్కువ కిరాయితో కొండపైన దుకాణాలు నిర్వహిస్తూ వాటిని అధికారుల మరియు రాజకీయ నాయకుల పైరవిలతో రెన్యువల్ చేసుకుంటూ కొత్తవారికి టెండర్లు వేసే అవకాశం ఇవ్వకుండా చేస్తున్న వర్తక సంఘాన్ని తక్షణమే రద్దు చేసి టెండర్లు వేయాలని కోరడం జరిగింది. గతంలో కేవలం 30, 40 షాపులే ఉండేవి. ఇప్పుడు వాటిని 114 షాపులుగా పెంచారు. రాజకీయ, అధికార బలంతో ఇష్టం వచ్చిన విధంగా ఈ షాపులను కేటాయిస్తున్నారు. స్వామివారి దేవస్థానం అభివృద్ధిలో భాగంగా వీళ్లు ఎటువంటి ఆస్తులు కోల్పోలేదు, స్వామి వారి కోసం ఎంతోమంది వారి ఇండ్లను భూములను కోల్పోయారు. వారికి ఎటువంటి న్యాయం జరగలేదు. ఇట్టి వర్తక సంఘం వల్ల దేవస్థానానికి మరియు భక్తులకు నష్టమే తప్ప లాభం లేదు. కావున తక్షణమే వర్తక సంఘాన్ని రద్దుచేసి స్థానికులకు అందుబాటులో ఉండే విధంగా టెండర్లు వేయాలని కోరడం జరిగింది. గత నెల 31.05.26 వరకు వారికి గడువు ముగిసిన ఒక నెల వారికి మళ్ళీ అవకాశం ఇవ్వడాని తీవ్రంగా వ్యతిరేకించడం జరిగింది. ఇదే విధంగా కొనసాగించడం వల్ల దేవస్థానానికి ఆదాయం గండి పడుతుందని వాటిని కచ్చితంగా టెండర్ లు వేయాలని కోరడం జరిగింది. లేకపోతే ఉద్యమం కార్యాచరణ పెద్ద ఎత్తున చేస్తామని కమిటీ సభ్యులు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం యొక్క దీక్షలో పాల్గొన్నవారు దేవపూజ అశోక్, దండ్ల భానుచందర్, కర్రె శ్యామ్, శివరాత్రి వంశీ, పసుపునుటి మురళి, సందా ప్రవీణ్, ఈ కార్యక్రమానికి మద్దతూ ఇచ్చిన వారు, కాటబత్తిని ఆంజనేయులు, మాటూరి బాలయ్య, మీర్యాలా క్రిష్ణ, బండి అనిల్, కల్వకొలను సతీష్ భట్, అరె వెంకటేష్, పల్లపు రవి, పబ్బల ఉప్పలయ్య,అరె రాంచందర్, దొమ్మాట ప్రభాకర్, కర్రె ప్రవీణ్, బుగ్గా ఆంజనేయులు, కొన్నె సంజీవ, ఎక్కాలదేవి దినేష్, ఆవుల యాదగిరి, పడ్డాగంటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన మాజీ కార్పొరేటర్ ముద్దం

**జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న ముద్దం**

హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 28, ఓల్డ్ బోయిన్పల్లి ప్రతినిధి : సికింద్రాబాద్ సర్కిల్ 3 లోని కూకట్పల్లి నియోజకవర్గ పరిధిలోని ఓల్డ్ బోయినపల్లి 262 మరియు 264 డివిజన్లో జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా హస్మత్‌పేట్ మోడల్ మార్కెట్, అంజయ్య నగర్ కమ్యూనిటీ హాల్,హరిజన బస్తీ, ఆర్ఆర్ నగర్ హెచ్.ఏ.ఎల్ పార్క్ కేంద్రాలలో ఏర్పాటు చేసిన పోలియో చుక్కల పంపిణి బూత్‌లను ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ సందర్శించారు. ఈ సందర్భంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని ప్రారంభించి,తల్లిదండ్రులు తమ 5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని విజ్ఞప్తి చేశారు. ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు,అంగన్‌వాడీ సిబ్బంది చేస్తున్న సేవలను అభినందిస్తూ, దేశం పోలియో రహితంగా కొనసాగాలంటే ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం నరసింగరావు,బాల్‌రాజ్, బుర్రి యాదగిరి,శ్రీనివాస్ రెడ్డి,మక్కల సత్యనారాయణ, నరసింహ, మల్లేష్ యాదవ్, శేఖర్ యాదవ్, మెడికల్ ఆఫీసర్ డా. ఎలిజా కెన్నెడీ, ఫార్మసీ ఆఫీసర్ కె. ప్రభంద, ల్యాబ్ టెక్నీషియన్ కె. కీర్తి, అకౌంటెంట్ ఎం. సునీల్ రాజ్, ఏఎన్ఎంలు ఎ. సరిత, ఎ. శ్రావంతి, పి. సంధ్యారాణి, పి. జ్యోతి, వి. మంజుల, ఆశా వర్కర్లు ఉమారాణి, సుమలత, సుహాసిని పాల్గొన్నారు.



# హస్మత్‌పేట్ హైడ్రా కూల్చివేతల బాధితులకు న్యాయం చేయాలి

**అక్రమ స్థలాలు విక్రయించిన బ్రోకర్లపై కఠిన చర్యలు తీసుకోవాలి....**

**మీడియా సమావేశంలో ముద్దం నరసింహ యాదవ్ వెల్లడి**

హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 28, ఓల్డ్ బోయినపల్లి ప్రతినిధి : కూకట్‌పల్లి నియోజకవర్గంలోని బాలానగర్ మండలం ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ హస్మత్‌పేట్ చిత్రీగడ్డ సర్వే నంబర్--1లో హైడ్రా చేపట్టిన కూల్చివేతల అంశంపై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చట్టవిరుద్ధంగా ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడం సమంజసమేనని, అయితే అమాయక ప్రజలను తప్పుదారి పట్టించి అక్రమ స్థలాలను విక్రయించిన బ్రోకర్లు, సంబంధిత వ్యక్తులపై కూడా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చట్టబద్ధమైన స్థలమని నమ్మి జీవితకాల పొదుపులతో స్థలాలు కొనుగోలు చేసిన అమాయక కుటుంబాలు నేడు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, అలాంటి బాధితులకు ప్రభుత్వం తగిన న్యాయం చేయాలని కోరారు. గతంలో కొందరు ప్రభావశీలులు (నవాబులు) ఈ స్థలాలను విక్రయించినట్లు ఆరోపణలు ఉన్నాయని పేర్కొంటూ, బాధితుల వద్ద ఉన్న రిజిస్ట్రేషన్ పత్రాలు, ఇతర





ఆధారాలను సేకరించి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించి వారికి న్యాయం జరిగేలా కృషి చేస్తామని తెలిపారు. ఇళ్లను కోల్పోయిన అర్హులైన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు లేదా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించి వారి పునరావాసానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాధితుల సమస్యల పరిష్కారం కోసం అన్ని స్థాయిల్లో పోరాటం చేస్తామని, వారికి అన్ని విధాలా అండగా నిలుస్తామని ముద్దం నరసింహ యాదవ్ హామీ ఇచ్చారు.

## పోలియో రహిత సమాజ నిర్మాణానికి అందరు సహకరించాలి.....!

**- కోహిర్ మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్**





**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్, 28,జహీరాబాద్:** పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోహిర్ మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్ పేర్కొన్నారు. దేశవ్యాప్త పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం కోహిర్ పట్టణంలోని వివిధ వార్డులలో ఏర్పాటు చేసిన కేంద్రాలను ఆయన సందర్శించి, చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా చైర్మన్ ఎం. అశోక్ మాట్లాడుతూ చిన్నారుల నిండు జీవితానికి రెండు చుక్కల పోలియో వ్యాక్సిన్ ఎంతో అత్యవసరమని, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తల్లిదండ్రులు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. పోలియో మహమ్మారిని దేశం నుండి పూర్తిగా తరిమికొట్టేందుకు ప్రజలు, ప్రభుత్వ యంత్రాంగం కలిసికట్టుగా పనిచేయాలన్నారు. వార్డుల పరిధిలో ఏ ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు వేసుకోకుండా విస్మరణకు గురికావద్దని ఆయన పిలుపునిచ్చారు.

## మల్లగూడెం నూతన పాల సంఘం చైర్మన్ గా గొడుగు కనకయ్య....



హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 28, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : రాజపేట మండలం మల్లగూడెం గ్రామ పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం ఎన్నికలు నిర్వహించడం జరిగినది. ఇట్టి ఎన్నికలలో చైర్మన్ గా గొడుగు కనకయ్య, నూతన డైరెక్టర్లుగా నీల రాములు, బోయిని కనకయ్య, ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి ఎన్నికల అధికారిగా నీల కుమార స్వామి మరియు ఇట్టి ఎన్నికలలో గ్రామ సర్పంచ్ జెన్నపల్లి బాలరాజ్ రెడ్డి, మాజీ సర్పంచ్ గొడుగు రాజు, డైరెక్టర్లు రెడ్డబోయిన రాజు, గొడుగు రాజు, గొడుగు పెద్దకిష్టయ్య, గొట్టం రవీందర్ రెడ్డి, మల్లపురం శ్రీనివాస్, మాలి మాధవరెడ్డి మరియు గ్రామ పాడి రైతులు, పాల్గొనడం జరిగింది.

## వికాలాంగుల హెల్పింగ్ సొసైటీ ఆధ్వర్యంలో హెలెన్ కేల్లర్ కు నివాళులు.....



హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 28, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలశీ, వెల్మజాల గ్రామంలో దివ్యాంగుల ఉద్యమ నేత హెలెన్ కేల్లర్ 146వ జయంతిని పురస్కరించుకొని ఆదివారం రోజు వికాలాంగుల హెల్పింగ్ సొసైటీ ఫౌండర్ సింగారం రమేష్ హెలెన్ కేల్లర్ చిత్ర పటానికి పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హెల్పింగ్ సొసైటీ ఫౌండర్ సింగారం రమేష్ మాట్లాడుతూ... దివ్యాంగుల సమస్యలపై హెలెన్ కెల్లర్ ఎన్నో ఉద్యమాలు చేశారని కొనియాడారు. ఆమె స్ఫూర్తితో దివ్యాంగులు మరింత ముందుకు సాగాలని కోరారు. మహిళలు, పేదరికం సమస్యలపై హెలెన్ కెల్లర్ ముందుకు సాగారని అన్నారు. అదేవిధంగా దివ్యాంగుల సంక్షేమానికి అడ్వైజర్ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వన్నీ డిమాండ్ చేశారు. దివ్యాంగులకు ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉండాలని విద్య ఉపాధి పునరావాసం జీవనోపాధి రంగాల్లో దివ్యాంగులకు విస్తృత అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేసారు. సమాజ అభివృద్ధిలో దివ్యాంగులను భాగస్వామ్యం చేయాలని కోరారు, మరియు మహిళా సమాఖ్యలు ఆధ్వర్యంలో నైబర్హుడ్ సెంటర్ల ద్వారా పునరావాస కేంద్రాలు, దివ్యాంగ బాల బాలికలకు అమలు చేయాలని కోరారు. ప్రభుత్వం దివ్యాంగులకు ఆత్మవిశ్వాసాన్ని అందించే సాధనాలు పంపిణీ చేయాలని కోరారు.

# హస్మాత్ పేట్ ఛత్రిగడ్డ హైడ్రా కూల్చివేతలపై బీజేపీ నేతల ఆగ్రహం

## హైడ్రా చర్యలపై అగ్రహం వ్యక్తం చేసిన ఎంపీ ఈటల

హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 28, హస్మాత్ పేట్, ఓల్డ్ బోయినపల్లి ప్రతినిధి : మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలానగర్ మండలం ఓల్డ్ బోయినపల్లి డివిజన్లోని హస్మాత్ పేట్ గ్రామంలోని ఛత్రిగడ్డ ప్రాంతంలో గల సర్వేనెంబర్ 1 భూమిపై శనివారం జరిగిన హైడ్రా కూల్చివేతలపై మేడ్చల్ మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేసారు.ఎంపీ ఈటల శనివారం రోజున విషయం తెలుసుకున్న గృహ నిర్బంధం వల్ల రాలేక పోయారు.ఆదివారం ఉదయం ఎంపీ ఈటల,ఓల్డ్ బోయిన్పల్లి మరియు అల్వాల్ బీజేపీ నాయకులతో కలిసి సంఘటన స్థలానికి వెళ్లి ప్రాంతాన్ని సందర్శించి భాధితులను పరామర్శించి జరిగిన అన్యాయాన్ని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భాధితులు ఎంపీ సమక్షంలో వారికీ జరిగిన అన్యాయంపై కన్నీటి పర్యంతం అయ్యారు.ఈ సందర్భంగా ఎంపీ ఈటల మాట్లాడుతూ ఆర్కియాలజీ భూమి అని, ప్రైవేటు భూమి అని అంటున్నారు.అనేక సంవత్సరాలుగా హమాలీలు ఆటో డ్రైవర్లు ఇళ్లలో పనిచేసే వారు తక్కువ రేట్ కి వస్తుంది అని 60 గజాల భూములు కొనుక్కున్నారు.ఒక తరం రక్తాన్ని చెమటగా మార్చి ఇల్లు కట్టుకున్నారు.ఆనాడు లేఅవుట్ చేస్తున్నప్పుడు ఇది ఆర్కియాలజీ భూమి అని కనిపించలేదా.నీకు దమ్ము నిజాయితీ ఉంటే ఆనాడు దొంగతనంగా లే అవుట్ చేసిన వారి మీద చర్యలు తీసుకునే ప్రయత్నం చేయండి.అంతే తప్ప పేదవారి ఇళ్లను కూల్చివేస్తే ఖబర్దార్ అని హెచ్చరిస్తున్నాను.50 గజాల స్థలాలను కొనుక్కున్న పేదవారి స్థలాలను గుంజుకోవద్దు.బ్రోకర్ల చేతిలో, కబ్జాదారుల చేతిలో ఉన్న భూమిని గుంజుకోండి.దాంట్లో పేదవారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కట్టించండి తప్ప కష్టపడ్డ నిరుపేదల ఇళ్లను కూల్చివేసే అధికారం మీకు ఎవరు ఇచ్చారు.మీ లాగానే గత ముఖ్యమంత్రులు ఉండి ఉంటే పేదలకు గజం జాగా దక్కేది కాదు.ఇల్లు కట్టుకునేవారు కాదు. హైదరాబాద్లో ఇన్ని బస్తీలు వెలిసేవి కావు.రేవంత్ రెడ్డి కొత్తగా సీఎం అయినట్టు, ఈయనే సత్య హరిశ్చంద్రుడు అన్నట్టు పిచ్చి పనులు చేస్తే మంచిది కాదు అని హెచ్చరిస్తున్నాను.పోలీసులకు అధికారులు పోలీసు ఫోర్సు పంపించండి అనగానే పంపిస్తున్నారు. గుండాలను, ఖూనీ కోరులను, కబ్జాదారులను కంట్రోల్ చేయాల్సిన పోలీసులు పేదల ఇళ్లను కూలగొడుతుంటే అండగా ఉండటం శోచనీయం.పోలీసు వ్యవస్థకు ఇది మచ్చ లాంటిది.హైడ్రా పేదల కళ్లలో మట్టి కొట్టకండి.హస్మత్ పేట్ భూముల లే అవుట్ చేసిన వారిని,దాని వెనుక ఉన్న రాజకీయనాయకులు,అనుమతి ఇచ్చిన అధికారులు అందరినీ జైల్లో పెట్టాలి.60 గజాలు కొన్న పేదలకు రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తున్నా.కంటోన్మెంట్ 57, 157 సర్వే నంబర్ లో వివాదాస్పద భూమిలో ఈ ప్రభుత్వం లే అవుట్ కి అనుమతి ఇచ్చింది. వచ్చే ప్రభుత్వం దీనిని మళ్లీ రద్దు చేస్తుందేమో. అందుకే పేద ప్రజలారా వివాదాస్పద భూములను కొనుగోలు చేయకండి ఇబ్బందులు పడకండి






# చిట్కుల్ వడ్డెర కాలనీ: కొత్త మునేశ్వర స్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ఠాన

**ముఖ్యఅతిథిగా : మాజీ జడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్**

హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 28, పటాన్ చెరు: పటాన్చెరు మండల శాంతి, సుభిక్షం కోసం శ్రీకాంత్ గౌడ్ ఆశీర్వదించారు ఆలయం స్థానిక ఐక్యతకు, ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీకగా నిలుస్తుందని వ్యాఖ్యనించారు. ఇస్నాపూర్ మున్సిపల్ సభ్యులు బాబా నిజాముద్దీన్, చందర్, చక్రపాణి, భాస్కర్ సంఘంలో పాల్గొన్నారు. పవిత్ర కార్యక్రమానికి పల్, ముత్తు, శకీల్, క్రాంతి, సల్మాన్, వినీత్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. చిట్కుల్ వడ్డెర్ కాలనీ – ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలో చిట్కుల్ వడ్డెర్ కాలనీలో ఇటీవల నూతనంగా నిర్మించిన శ్రీ మునేశ్వర స్వామి ఆలయంలో విశిష్ట విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించబడింది. పటాన్ చెరు మండల ఇంచార్జ్ మాజీ జడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్ పాల్గొని స్వామివర్యులను దర్శించి ఆశీర్వదించారు. శ్రీకాంత స్వామి అనుగ్రహంతో గ్రామంలో శాంతి, సుభిక్షం నెలకొని ప్రతి కుటుంబం ఆరోగ్యంతో, ఐశ్వర్యంతో ఉండాలని ఆయన ఆకాంక్ష వ్యక్తం చేసారు.అనేక స్థానిక నాయకులు, ఇస్నాపూర్ మునిసిపల్ కో ఆప్షన్ సభ్యుడు బాబా నిజాముద్దీన్, చందర్, చక్రపాణి, భాస్కర్ సహా పలువురు సామాజిక, ఆధ్యాత్మికపరులైన ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా చేయగా, పల్, ముత్తు, షకీల్, క్రాంతి, సల్మాన్, వినీత్



రెడ్డి తదితరులు కూడా హాజరయ్యారు. ఈ ఆలయం కాలనీ ప్రజల ఐక్యతకు మరియు ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీకగా నిలుస్తుందని స్థానికులు భావిస్తున్నారు.

# తమ పిల్లలకు రెండు చుక్కలతో బంగారు బాట వేయాలి...

**పోలియో వ్యాధి నిర్మూలనకు అందరు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి**

**పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన తాళ్లగూడ సర్పంచ్ సట్లపల్లి గోవింద్ గౌడ్**



హైదరాబాద్ పల్స్ న్యూస్,జూన్ 28, షాద్నగర్ నియోజకవర్గం : నందిగామ మండలం తాళ్లగూడ గ్రామంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని నేడు సర్పంచ్ సట్లపల్లి గోవింద్ గౌడ్ నేడు లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఐదు సంవత్సరాలలోపు పిల్లలకి పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని,తమ పిల్లల భవిష్యత్తుకు రెండు చుక్కలతో బంగారు బాట వేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్, అంగన్వాడీ టీచర్,గ్రామ ప్రజలు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమం...

**పాల్గొన్న నారాయణఖేడ్ ఎస్సై శ్రీశైలం**




హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 28, నారాయణ ఖేడ్ : వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ప్రతిసారి నిర్వహించడం జరుగుతుందన్నారు ఈ సందర్భంగా నారాయణఖేడ్ ఎస్సై శ్రీశైలం మాట్లాడుతూ 0–5 సంవత్సరాల పిల్లలకు పోలియో భారీ నుండి రక్షించడానికి ఈ రెండు చుక్కలనేది ఎంతో దోహదపడుతుందన్నారు ప్రతి పిల్లవాడికి పోలియో చుక్కలను తప్పకుండా వేయించాలన్నారు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించడం పట్ల వారికి అభినందించారు కార్యక్రమం లో వాసవి క్లబ్ అధ్యక్షులు సాయిబాబు వాసవి ఏనులు సాయి సంగమేశ్వర్ కోటగిరి నరసింహులు కోటగిరి సతీష్ కమ్యూనిస్టు లీడర్ చిరంజీవి సిపిఐ నాయకులు ఆనంద్

# పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

**జహీరాబాద్ 36 వార్డు కౌన్సిలర్ అప్పం శ్రావణ్ కుమార్**

హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 28, జహీరాబాద్ టౌన్:
తల్లిదండ్రులు తమ పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని జహీరాబాద్ మున్సిపాలిటీ 36 వార్డు కౌన్సిలర్ అప్పం శ్రావణ్ కుమార్ కోరారు. వార్డులోని శాంతినగర్ అంగన్ వాడీ కేంద్రంలో ఆదివారం జరిగిన పల్స్ పోలియో కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. సిబ్బందితో కలిసి ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు. ఈ సందర్భంగా అక్కడకు వచ్చిన తల్లిదండ్రులతో ముచ్చటించారు. గతంలో పోలియో వ్యాధి కారణంగా చాలా మంది చిన్నారులు దివ్యాంగులయ్యారని గుర్తుచేశారు. గత పదేళ్ల పాలనలో పోలియో రహిత భారత్ ఉద్యమాన్ని కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఉధృతం చేసిందన్నారు. నేడు పోలియో కారణంగా ఏ చిన్నారి కూడా దివ్యాంగులయ్యే పరిస్థితి లేదని స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా ఎటువంటి ఇబ్బంది లేకుండా చిన్నారులు ఆరోగ్యంగా ఎదిగేందుకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని వారిని కోరారు.



# సీఎం ను భువనగిరి అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరిన మున్సిపల్ చైర్ పర్సన్



హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 28, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని భువనగిరి మున్సిపల్ చైర్ పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ మర్యాదపూర్వకంగా కలిసి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలో పలు అభివృద్ధి పనుల నిమిత్తం అనగా భువనగిరి పట్టణం నకు యు.జి.డి, హెచ్ఎండబ్ల్యూఎస్ సైనికపురి నుండి ప్రత్యేక పైపులైన్ వేయటకు, పట్టణం నకు టౌన్ హాల్, ఫంక్షన్ హాల్ నిర్మాణం చేపట్టుటకు, పట్టణ ప్రజలకు మౌలిక వసతుల నిమిత్తం సిసి రోడ్లు, స్ట్రీట్ లైట్లు, పట్టణంలోని ఇండోర్ స్టేడియం ను అభివృద్ధి చేయుటకు, ఇతర అభివృద్ధి పనుల నిమిత్తం, పార్కులను అభివృద్ధి పనులు చేయుటకు, స్మశాన వాటికలు అభివృద్ధి చేయుటకు నిధులు మంజూరు చేయవలసిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, పిసిసి డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్ మరియు మాజీ ఎంపీపీ నూతి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోలియో చుక్కలతో చిన్నారులకు బంగారు భవిష్యత్తు....



హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 28, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : ఆలేరు మండలం శారాజీపేట గ్రామంలో పల్స్ పోలియో చుక్కలు కార్యక్రమన్ని విజయ వంతం చేసిన గ్రామ సర్పంచ్ కంతి మధు మాట్లాడుతూ..."ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు బంగారు బాట అవుతుంది అని అన్నారు. "పోలియో చుక్కలతో చిన్నారులకు బంగారు భవిష్యత్తు ఇచ్చిన వాళ్ళం అవుతామని అన్నారు. 5 సంవత్సరాలలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజ నిర్మాణానికి మరో ముందడుగు వేయలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన తల్లిదండ్రులకు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందికి ఆశా కార్యకర్తలకు అంగన్వాడీ సిబ్బందికి మరియు సహకరించిన గ్రామ ప్రజలందరికీ సర్పంచ్ కంతి మధు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# పాముకుంట పాల సొసైటీ చైర్మన్ గా మూడవసారి ఏకగ్రీవంగా రంగ పాండు గౌడ్



హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 28, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : రాజపేట మండలం పాముకుంట పాల ఉత్పత్తి దారుల సహాయక సహకార సంఘం చైర్మన్ గా మూడవసారి ఏకగ్రీవంగా రంగ పాండు గౌడ్ ని ఎన్నుకున్నారు. డైరెక్టర్లుగా బచ్చలి సాయిలు, గొడుగు అంజయ్య, భీమగాని సత్యనారాయణ, కాకల్ల నవీన్ కుమార్, దౌలపురం కనక లక్ష్మి, లను డైరెక్టర్లు గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు రైతులు శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారి పొన్నబోయిన యాకూబ్ పాలకవర్గ సభ్యులు, రైతులు, సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ రంగ పాండు గౌడ్ మాట్లాడుతూ... రైతులు మదర్ డెయిరీకి పాలు పోసి అధిక ధరలు పొందాలనీ ప్రైవేట్ డైరీలకు పాలు పోసి మోసపోవద్దని అన్నారు. ఎన్నికకు సహరించిన పాడి రైతులకు కృతజ్ఞులు తెలిపారు.

## చిన్నారులకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలి....

### వార్డు సభ్యులు కర్రే చంద్రశేఖర్



హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 28, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామ పంచాయితీ ఆవరణంలో పోలియో దినోత్సవం సందర్భంగా జూన్ 28 ఆదివారం పోలియో కేంద్రాన్ని ఏర్పాటు చేసి మల్లాపురం గ్రామంలో ఉన్న బీసీ కాలనీ మరియు ఎస్సీ కాలనీ పిట్టలగూడెంలో ప్రతి కుటుంబంలోనీ 5 సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ వార్డు సభ్యులు కర్రే చంద్రశేఖర్, కళ్లెం కనకరాజ లు మాట్లాడుతూ, ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయడం ద్వారా రాబోయే కాలంలో ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా ఉండడానికి చిన్నారులకు వారి తల్లిదండ్రులు ఈ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని కోరారు. మరియు మల్లాపురంలో ఆరోగ్య ఉపకేంద్రం డాక్టర్ మూల్యాంక మరియు ఎఎన్ఎం సునీత, ఆశ వర్కర్ ఒగ్గు సిద్ధమ్మ, నిమ్మల రేణుక, తంగళ్ళపల్లి అండాలు, వారు చేస్తున్న సేవలను గ్రామస్తులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు పిట్టల కనకరాజు, చిక్కుడు కిష్టమ్మ, శిఖ ప్రియాన్సీ, కర్రె భూషోల ఐయాన్, వియన్, తదితరులు పాల్గొన్నారు

## మంద కృష్ణ మాదిగను కలిసిన : ఇంజ మహేష్ మాదిగ



హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 28, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా, రాజపేట మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన ఎంఈఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు, దళిత రత్న అవార్డు గ్రహీత, శ్రమ శక్తి అవార్డు గ్రహీత, ఇంజ మహేష్ మాదిగ మహా జననేత, పద్మశ్రీ మందకృష్ణ మాదిగని హైదరాబాద్ అంబర్పేట్ లో తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ మాదిగ యాదాద్రి జిల్లాలో మాదిగ ఉద్యోగుల ప్రమోషన్ల గురించి చర్చించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతిగారి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## రెండు చుక్కలతో పోలియోను తరిమికొడదాం....

### సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైరి విశ్వనాథం గౌడ్




హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 28, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో బస్టాండ్ వద్ద పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైరి విశ్వనాథం గౌడ్, గడ్డం సిద్దులు ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఐదేళ్ల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించండి, రెండు చుక్కల మందు చిన్నారుల భవిష్యత్తుకు భరోసానివ్వండి పోలియో రహిత సమాజం నిర్మాణం కోసం కేంద్రాలకు వెళ్లి మీ పిల్లలకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాటూరి నరసింహులు, మిరియాల సరూప, ఆకుల మాధవి, దొంగల రేణుక, తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మతల్లి ఆలయ నిర్మాణానికి భక్తులు, దాతలు ఆర్థిక సహాయం.....

### రూ.5,016 విరాళం అందించిన నునావత్ సోదరులు....

**హైదరాబాద్ పల్స్ జూన్ 28, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి :** డోర్నకల్ పట్టణంలో ఆధ్యాత్మిక సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన శ్రీ గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణ కార్యక్రమానికి భక్తులు, దాతలు స్వచ్ఛందంగా ముందుకొస్తూ తమ వంతు సహకారాన్ని అందిస్తున్నారు. ప్రజల భాగస్వామ్యంతో ఆలయ నిర్మాణ పనులు దశలవారీగా కొనసాగుతుండగా, సమాజంలోని వివిధ వర్గాలకు చెందిన భక్తులు తమ దాతృత్వాన్ని చాటుకుంటూ నిర్మాణ కార్యక్రమానికి అండగా నిలుస్తున్నారు. ఈ నేపథ్యంలో వెన్నారం రాము తండాకు చెందిన మాలోత్ నెహ్రూ నాయక్ గారి ప్రియ శిష్యులు నునావత్ సాయి కుమార్, నునావత్ అనిల్ సోదరులు ఆలయ నిర్మాణ నిధికి రూ.5,016 విరాళాన్ని అందజేశారు. తమకు గంగమ్మ తల్లిపై ఉన్న భక్తి, విశ్వాసానికి గుర్తుగా ఈ విరాళాన్ని సమర్పించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, గంగమ్మ తల్లి ఆలయం నిర్మాణం కేవలం ఒక దేవాలయ నిర్మాణం మాత్రమే కాకుండా గ్రామ సంస్కృతి, ఆధ్యాత్మిక సంప్రదాయాల పరిరక్షణకు ప్రతీకగా నిలవనున్నదని పేర్కొన్నారు. భక్తులు అందిస్తున్న ప్రతి రూపాయి ఆలయ నిర్మాణాన్ని మరింత వేగవంతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. నునావత్ సోదరులు అందించిన విరాళం సేవాభావానికి నిదర్శనమని కొనియాడిన కమిటీ సభ్యులు, వారి సహకారం ఇతరులకు కూడా స్ఫూర్తిగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. ఆలయ నిర్మాణం పూర్తయ్యే వరకు ప్రతి భక్తుడు తనకు చేతనైన విధంగా సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. విరాళం



అందించిన నునావత్ సాయి కుమార్, అనిల్ సోదరులకు ఆలయ నిర్మాణ కమిటీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసింది. శ్రీ గంగమ్మ తల్లి అనుగ్రహంతో వారి కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సుఖశాంతులు, అభివృద్ధి కలగాలని ఆకాంక్షించింది.

## ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న మహనీయులకు పూలమాల కార్యక్రమం....

### మహనీయుల ఆశయాలే సమాజ అభ్యున్నతికి మార్గం...

### ఆర్.జీ.కే కాలనీ మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహణ...

హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 28, దమ్మాయిగూడ ప్రతినిధి : దమ్మాయిగూడ డివిజన్ పరిధిలోని ఆర్జీకే కాలనీలో మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చైతన్య భూమి ప్రాంగణంలో ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న మహనీయులకు పూలమాల కార్యక్రమంలో భాగంగా భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌కు 225వ వారపు పూలమాల కార్యక్రమం, మహాత్మా జ్యోతిరావు పూలేకు 25వ వారపు పూలమాల కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్జీకే కాలనీ మాల సంక్షేమ సంఘం కుటుంబ సభ్యుడు, దివంగత కె. భాస్కర్ సతీమణి కె. విజయ ముఖ్య అతిథిగా హాజరై మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే చూపిన సమానత్వం, విద్య, సామాజిక న్యాయం మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని అన్నారు. సమాజంలో చైతన్యం, విద్యాభివృద్ధి, ఐక్యత కోసం ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగడం అభినందనీయమని పేర్కొన్నారు. మాల సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ, మహనీయుల ఆశయాలను భావితరాలకు చేరవేయాలనే సంకల్పంతో ప్రతి ఆదివారం పూలమాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. యువత మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని విద్య, క్రమశిక్షణ, సేవాభావంతో సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కోలాటి రాజు, ప్రధాన కార్యదర్శి



గౌతమ్, కోశాధికారి పాదుకుల రూప చంద్రమౌళి, సలహాదారులు యాట రాజు, తాడేపల్లి అబ్బులు, మోతే రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షులు కే. ఆంజనేయులు, కార్యనిర్వాహక అధ్యక్షుడు వినాయకరావు, సంఘం పెద్దలు చెన్నయ్య, సలగళ్ల కనకరాజు, ప్రతినిధులు, యువత టి. రాధాకృష్ణ, సంఘ సభ్యులు కనకయ్య, స్వామి, జ్యోతి కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహనీయులకు ఘనంగా నివాళులర్పించారు.

## నిరుపేదల ఇళ్ల కూల్చివేత బాధాకరం...

### బాధితులకు న్యాయం జరిగే వరకు ఉద్యమం కొనసాగిస్తాం:

### బీజేపీ కంటెస్టెడ్ కార్పొరేటర్ ఏనుగుల తిరుపతి

హైదరాబాద్ పల్స్ న్యూస్, హస్మాత్ పేట్, ఓల్డ్ బోయిన్పల్లి ప్రతినిధి : మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలానగర్ మండలం హస్మత్‌పేట్ చక్రీగడ్డ సర్వే నంబర్--1లో హైడ్రా చేపట్టిన కూల్చివేతలతో నిరుపేద కుటుంబాలు తీవ్ర ఆందోళనకు గురయ్యాయని బీజేపీ కంటెస్టెడ్ కార్పొరేటర్ ఏనుగుల తిరుపతి అన్నారు. శనివారం కూల్చివేతలపై సాయంత్రం బాధితులకు అండగా ఎంపీ ఈటల నివాసానికి తీసుకొని వెళ్లి జరిగిన అన్యాయాన్ని ఎంపీ దృష్టికి తీసుకెళ్లిన ఏనుగుల తిరుపతి. ఆదివారం ఎంపీ ఈటల బీజేపీ నేతలతో కలిసి హైడ్రా కూల్చివేతలపై బాధితుల నుండి



సమాచారాన్ని, ఆవేదనను గ్రహించారు ఈ సందర్భంగా ఏనుగుల తిరుపతి ఎంపీ వెంటే ఉంటు ప్రాంతాన్ని పరిశీలించి, బాధితుల అక్రోశనలు, ఆవేదనలను పరిస్థితులను తెలుసుకున్నారు. అనంతరం బాధితులు మరియు ఏనుగుల తిరుపతి మీడియాతో మాట్లాడుతూ, నిరుపేదల ఇళ్లను కూల్చివేయడం సరైన చర్య కాదని అభిప్రాయపడ్డారు. సర్వే నంబర్–1లో జరిగిన కూల్చివేతల ఘటన తీవ్ర సంచలనం సృష్టించినప్పటికీ, స్థానిక ప్రజాప్రతినిధులు బాధితులను పరామర్శించేందుకు ముందుకు రాకపోవడం బాధాకరమని అన్నారు. ఈ పరిస్థితుల్లో బాధిత కుటుంబాలు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నాయని పేర్కొన్నారు. ఆదివారం మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ బాధితులను పరామర్శించి వారికి భరోసా ఇచ్చారని, బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని ఆయన ప్రకటించారు. అక్రమ స్థలాల నమోదు ఎలా జరిగిందనే అంశంపై సంబంధిత రెవెన్యూ అధికారులు, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం పాత్రపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. బాధితులకు పూర్తి న్యాయం జరిగే వరకు ఉద్యమం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పలువురు బాధితులు కూడా తమ ఆవేదన వ్యక్తం చేస్తూ, తమ సమస్యలు పరిష్కారం కాకపోతే అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు.

### సొంత నిధులతో 12 అడుగుల

## ఛత్రపతి శివాజీ మహారాజ్ కాంస్య విగ్రహం

### ఆల్విన్ కాలనీ చౌరస్తాలో భూమిపూజ నిర్వహించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి.

### నేటి తరం యువత శివాజీ మహారాజ్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి.

### నియోజకవర్గ వ్యాప్తంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాల ఏర్పాటు.

పటాన్చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 28 : నేటితరం యువత ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలన్న సమున్నత లక్ష్యంతో పటాన్చెరు నియోజకవర్గం వ్యాప్తంగా శివాజీ మహారాజ్ మహనీయుడి విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం జెపి కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ చౌరస్తాలో సొంత నిధులతో ఏర్పాటు చేయనున్న 12 అడుగుల ఛత్రపతి శివాజీ మహారాజ్ కాంస్య విగ్రహ ఏర్పాటు కోసం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశభక్తి, ధైర్యసాహసాలు, స్వరాజ్య స్థాపనకు ప్రతీకగా నిలిచిన ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆదర్శాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ధర్మరక్షణ, ప్రజాపాలన, మహిళల గౌరవ పరిరక్షణ, పరిపాలనా దక్షతలో శివాజీ మహారాజ్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో సొంత నిధులతో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాలను ఏర్పాటు చేస్తూ, ఆయన గొప్పతనాన్ని భావితరాలకు చాటిచెప్పే కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు ఎమ్మెల్యే




తెలిపారు. రాబోయే మూడు నెలల్లోగా విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, శివాజీ అభిమానులు, యువకులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, విగ్రహ కమిటీ సభ్యులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డా, సంజీవరెడ్డి

**నూతన సిసి రోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే డా,సంజీవరెడ్డి**

హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 28, నారాయణఖేడ్ : నారాయణఖేడ్ మండల పరిధిలోని గుండు తండా మరియు దాని అనుబంధ తండాలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎం జి యన్ ఆర్ ఇ జి యస్ ) నిధుల కింద రూ. 12 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన సీసీ రోడ్డు పనులకు నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈరోజు శంకుస్థాపన చేసి, పనులను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తండాల సమగ్ర అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. గుండు తండా వాసుల సుదీర్ఘ కాల సమస్యలను దృష్టిలో ఉంచుకుని, రాబోయే రోజుల్లో తండాలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు.తండా పరిపాలన సౌలభ్యం కోసం త్వరలోనే నూతన పంచాయతీ బిల్డింగ్ మంజూరు చేస్తామన్నారు.గిరిజన సోదరుల శుభకార్యాలు, సమావేశాల కొరకు ఎస్టీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు కేటాయిస్తామని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించడంతో పాటు, తండాలో అంతర్గత మురికి కాలువలు (డ్రైనేజీలు), అదనపు సీసీ రోడ్ల నిర్మాణాన్ని యుద్ధప్రాతిపదికన పూర్తి చేయిస్తామని తండా వాసులకు భరోసా ఇచ్చారు. తండాల రూపురేఖలు మార్చడమే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తానని, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి పనులను నాణ్యతతో పూర్తి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో గుండు తండా సర్పంచ్ మెగావత్ మౌనిక సర్పంచ్, సర్దార్ నాయక్, సంజీవులు, సర్పంచ్లు, తాహెర్ అలీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ముంతాజ్ సెట్ మున్సిపల్ కోఅప్షన్ సభ్యులు,పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ,శివరాజ్




మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు,రుక్మిణి గోపాల్ రెడ్డి, కౌన్సిలర్, మచ్కురి సంగమేష్,స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు మరియు గుండు తండా గ్రామస్థులు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రధాని మోదీకి మరో అంతర్జాతీయ గౌరవం

హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 28 :
భారత ప్రధాని నరేంద్ర మోదీకి మరో అరుదైన గౌరవం దక్కింది. ప్రస్తుతం ప్రధాని మోదీ సీషెల్స్ పర్యటనలో ఉన్న విషయం తెలిసిందే. అయితే ఆ దేశ అత్యున్నత పురస్కారం అయిన 'గార్డియన్ ఆఫ్ ది బ్లూ హారిజన్' పురస్కారాన్ని ఆయన అందుకున్నారు. పర్యావరణ పరిరక్షణ, గ్లోబల్ గ్రీన్ గ్రోత్, సుస్థిర అభివృద్ధిలో మోదీ నాయకత్వానికి గుర్తింపునకు గానూ ఈ అవార్డు లభించింది. ఈ అవార్డును ఆ దేశ అధ్యక్షుడు పాట్రిక్ హెర్మినీ అందజేశారు. ఇక ఈ విషయంపై ప్రధాని నరేంద్ర మోదీ తన అధికారిక ఎక్స్ ఖాతా వేదికగా పోస్టు పెట్టారు." 'గార్డియన్ ఆఫ్ ది బ్లూ హారిజన్' పురస్కారాన్ని అందజేసినందుకు గానూ సీషెల్స్ ప్రజలు, ప్రభుత్వానికి, ఆ దేశ అధ్యక్షుడు హెర్మినీకు నేను కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ టైటిల్ ను నేను గౌరవంగా స్వీకరిస్తున్నాను. ఈ టైటిల్ ను క్లైమేట్ ఛేంజ్ కోసం పోరాడుతున్న అనేక దేశాలకు అంకితం చేస్తున్నాను. వాతావరణ మార్పును మనం తక్షణమే అధిగమించాల్సిన అవసరం ఉంది. ఈ మేరకు అన్ని దేశాలు ముందుకు రావాలి" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.ఆహార భద్రత, గ్రామీణాభివృద్ధి రంగాల్లో విశేష కృషి చేసినందుకు గానూ ఐక్యరాజ్యసమితికి చెందిన ఆహార, వ్యవసాయ సంస్థ ఈ ఏడాది మే నెలలోనే మోదీకి ప్రతిష్టాత్మక 'అగ్రికోలా మెడల్' ను అందించిన విషయం తెలిసిందే.





REPUBLIC OF SEYCHELLES

PRESIDENTIAL CITATION

The President of the Republic of Seychelles is pleased to bestow this Presidential Citation upon

HIS EXCELLENCY SHRI NARENDRA MODI

PRIME MINISTER OF THE REPUBLIC OF INDIA

GUARDIAN OF THE BLUE HORIZON

Designated by the President of the Republic of Seychelles

అంతకుముందు సియోల్ శాంతి బహుమతి, ఛాంపియన్స్ ఆఫ్ ది ఎర్త్ అవార్డులు ప్రధాని మోదీకి దక్కాయి.ఇక ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జూన్ 27న సీషెల్స్ దేశ పర్యటనకు వెళ్లారు. 2015 తర్వాత ఈ దేశానికి ప్రధాని మోదీ వెళ్లడం ఇది రెండోసారి. ఈ దేశంలో మోదీ పర్యటన జూన్ 29 వరకూ జరుగుతుంది. సీషెల్స్ నేషనల్ డే గోల్డెన్ జూబ్లీలో గెస్ట్ ఆఫ్ ఆనర్ గా మోదీ పాల్గొన్నారు. ఈ మేరకు విక్టోరియా ఎయిర్ పోర్టులో ప్రధాని మోదీకి ఘన స్వాగతం, సెరిమోనియల్ గార్డ్ ఆఫ్ ఆనర్ లభించింది.మరోవైపు ప్రధాని మోదీ 2014 లో భారత ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. ఇప్పటివరకు 100 విదేశీ పర్యటనలను ఆయన పూర్తి చేశారు. ప్రధాని హోదాలో ఇప్పటివరకు 78 దేశాలను సందర్శించారు. 12 ఏళ్లలో దాదాపు 80 దేశాలు.. 100 ఫారిన్ ట్రిప్పులతో ప్రధాని మోదీ నయా రికార్డ్ నెలకొల్పారు.

# ముందు మీ చరిత్రేంటో చూసుకోండి...
# అఖిలేశ్ యాదవ్ కు సీఎం యోగి ఆదిత్యనాథ్ కౌంటర్

సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధినేత అఖిలేశ్ యాదవ్ అయోధ్యపై చేసిన వ్యాఖ్యలపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రామభక్తులపై కాల్పులు జరిపిన చరిత్ర ఉన్న ఎస్పీ, అయోధ్యను పవిత్ర నగరంగా ఎలా తీర్చిదిద్దుతుందని ఆయన ప్రశ్నించారు. హిందూ మత సంప్రదాయాలను వ్యతిరేకించడమే ఎస్పీ నైజమని, ఆ పార్టీకి ఆలయ నగరి అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదని యోగి ఆరోపించారు.అయోధ్య విరాళాల్లో అవినీతిపై స్పందిస్తూ, తాము అధికారంలోకి వస్తే, ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తులు అసలైన ఆధ్యాత్మికతను అనుభవించేలా అయోధ్యను అద్వితీయమైన, సాటిలేని పవిత్ర నగరంగా అభివృద్ధి చేస్తామని అఖిలేశ్ యాదవ్ శనివారం 'ఎక్స్' వేదికగా ఒక ప్రకటన చేశారు. ఈ నేపథ్యంలో, హత్రాస్‌లో రూ.548 కోట్ల విలువైన 143 అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన అనంతరం యోగి మాట్లాడుతూ అఖిలేశ్ పై విమర్శలు గుప్పించారు. "నిన్న అఖిలేశ్ యాదవ్ ప్రకటన చూసి ఆశ్చర్యపోయాను. ఆయన ప్రభుత్వం వస్తే అయోధ్యను పవిత్ర నగరంగా చేస్తారట. మీరు ఏం పవిత్ర నగరం కడతారు? ముందు మీ చరిత్ర చూసుకోండి. రామభక్తులపై కాల్పులు జరిపించింది మీరే కదా?" అని యోగి నిలదీశారు.ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో, రామభక్తుల కృషి ఫలితంగా అయోధ్య నేడు తన పూర్వ వైభవాన్ని సంతరించుకుని 'త్రేతాయుగాన్ని' గుర్తుచేస్తోందని యోగి అన్నారు. ఈ అభివృద్ధిని చూసి ఇప్పుడు మీకు కూడా ఆశ కలుగుతోందని



ఎద్దేవా చేశారు. గతంలో ఎస్పీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పోలీస్ స్టేషన్లు, జైళ్లలో కృష్ణాష్టమి వేడుకలను నిలిపివేసిందని, కన్వర్ యాత్రపై ఆంక్షలు విధించిందని యోగి ఆరోపించారు.తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పరిస్థితులు మారాయని యోగి తెలిపారు. "ఈ రోజు హత్రాస్‌లో 22కు పైగా ఆలయాలను సుందరీకరించామని మా ప్రతినిధులు చెబుతున్నారు. ఇది ఎస్పీ హయాంలో సాధ్యమయ్యేదా? అప్పుడు ఈ డబ్బు శ్మశాన వాటికల గోడల నిర్మాణానికి వెళ్లేది. మేము ఆ డబ్బును ఆలయాల అభివృద్ధి వైపు మళ్లించాం" అని ఆయన స్పష్టం చేశారు.అయోధ్యలో మార్పులను స్వయంగా చూసి తెలుసుకోవాలని, ఒక్కసారైనా రామ్‌లల్లాను దర్శించుకోవాలని ప్రతిపక్ష నేతలకు ఆయన సూచించారు. కేవలం అయోధ్యే కాకుండా, మధుర, బృందావనంపైనా అఖిలేశ్ తన వైఖరి స్పష్టం చేయాలని యోగి సవాల్ విసిరారు. "మీకు నిజంగా ఆధ్యాత్మికతపై నమ్మకం ఉంటే, మధుర, బృందావనం, శ్రీకృష్ణ జన్మభూమి గురించి బహిరంగంగా మాట్లాడండి. శ్రీకృష్ణుడి జన్మస్థలాన్ని కూడా గౌరవించాలి" అని అన్నారు.ముల్లాల, మౌల్వీల ముందు మోకరిల్లడం తప్ప సమాజ్‌వాదీ పార్టీకి మరో అభివృద్ధి ఎజెండా లేదని, అభివృద్ధిపై దుమ్ము చల్లే ప్రయత్నం చేయవద్దని యోగి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అయోధ్య, మధుర, కాశీ వంటి పుణ్యక్షేత్రాలలో యాత్రికుల సౌకర్యాలను మెరుగుపరచడానికి తమ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఆయన వివరించారు.

# టి.ఆర్.పి డోర్నకల్ మండల యూత్ అధ్యక్షుడిగా శెట్టి రత్నాకర్ నియామకం....



హైదరాబాద్ పల్స్ జూన్ 28, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి : మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం పెరుమాండ్ల సంకీస గ్రామానికి చెందిన యువ నాయకుడు శెట్టి రత్నాకర్ ను తెలంగాణ రాజ్యాధికార పార్టీ డోర్నకల్ మండల యూత్ అధ్యక్షుడిగా ఆదివారం నియమించింది. పార్టీ స్థాపక అధ్యక్షులు తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగినట్లు పార్టీ నాయకులు వెల్లడించారు. నియామక పత్రాన్ని రాష్ట్ర సహాయ కార్యదర్శి ఊడుగుల ఐలయ్య యాదవ్, మహబూబాబాద్ జిల్లా యూత్ అధ్యక్షుడు నిమ్మనగంటి అనిల్ బాబు, విద్యార్థి విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శి బోయిన సందీప్ యాదవ్ శెట్టి రత్నాకర్ నివాసంలో అందజేయనున్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ యువత అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. అలాగే యువత పెద్ద ఎత్తున పాల్గొని పార్టీ బలోపేతానికి సహకరించాలని పిలుపునిచ్చారు. డోర్నకల్ మండలంలో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు యువతను సంఘటితం చేసి, బీసీల ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, రాజ్యాధికార సాధన లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో శెట్టి రత్నాకర్ సమర్థవంతంగా పనిచేస్తారని పార్టీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# పోలియో రహిత భారతదేశమే మన లక్ష్యం - ఎమ్మెల్యే శ్రీగణేష్

**పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్**



హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 28, పికెట్ ప్రతినిధి : ఆదివారం జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం 2026 లో భాగంగా పికెట్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో జరిగిన పల్స్ పోలియో కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ వైద్య సిబ్బందితో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కల మందు వేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ,పోలియో రహిత భారతదేశమే మన అందరి లక్ష్యమని,దీనిని సాధించాలంటే ప్రతి బిడ్డకూ క్రమం తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని, ప్రభుత్వం అందిస్తున్న అన్ని టీకాలను తప్పనిసరిగా వేయించాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ, మీ పిల్లల ఆరోగ్యం కోసం దగ్గరలోని పోలియో కేంద్రానికి వెళ్లి చుక్కల మందు వేయించాలని, ఇది పూర్తిగా ఉచితం, సురక్షితమని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విశాల్ రాజ్, వైద్య ఆరోగ్య సిబ్బంది,ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ వర్కర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న బద్దం బల్వంత్ రెడ్డి, మారుతీ




హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 28,సికింద్రాబాద్ ప్రతినిధి : కంటోన్మెంట్ ఒకటవ వార్డులో పల్స్ పోలియో కార్యక్రమంలో స్థానిక నాయకులు సికింద్రాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు బద్దం బల్వంత్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనాటి పిల్లలే మన దేశ భవిష్యత్తు,పోలియో రహిత దేశంగా మన భారతదేశం ఎదగాలని ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఒకటో వార్డ్ అధ్యక్షుడు కే.మారుతి గౌడ్ మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు బి.సదానంద్ పాల్గొన్నారు.

## ఓల్డ్ బోయినపల్లి డివిజన్లో పోలియో చుక్కల కార్యక్రమం...

### పోలియో రహిత దేశంగా, తెలంగాణ రాష్ట్రంగా నిలవాలని ఆకాంక్ష....



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 28, ఓల్డ్ బోయినపల్లి, సికింద్రాబాద్ ప్రతినిధి :** జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం 2026 కింద తెలంగాణ ప్రభుత్వం కమీషనర్ ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మరియు మిషన్ డైరెక్టర్ (ఎన్.హెచ్.ఎం) తెలంగాణ తెలంగాణ రాష్ట్రంలో 5 ఏళ్లలోపు పిల్లలందరికీ (0-5 సంవత్సరాలు) పోలియో చుక్కల కార్యక్రమం మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సికింద్రాబాద్ సర్కిల్ 3 ఓల్డ్ బోయినపల్లి 262 మరియు 264 డివిజన్లలో ఆరోగ్య కార్యకర్తల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఈ డ్రైవ్ జూన్ 28న ప్రారంభమైంది. పల్స్ పోలియో చుక్కల మందు జూన్ 28న ఓల్డ్ బోయినపల్లి, రాజరాజేశ్వరి నగర్, సమతా నగర్, మల్లికార్జున నగర్, ఎల్. బి.నగర్,హస్మాత్ పేట్, దుబాయ్ గేట్ ప్రధాన ప్రాంతాలలో ప్రభుత్వ పాఠశాలలు,వార్డు కార్యాలయాలు,ప్రైవేట్ హాస్పిటల్స్,ప్రధాన సెంటర్ల వద్ద బూత్‌లలో ఉదయం 7 నుండి సాయంత్రం 6 గంటల వరకు వేశారు.అలాగే 28 వ తేదీనే కాకుండా జూన్ 29 మరియు 30 తేదీల్లో ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి చుక్కలు వేయని పిల్లలను గుర్తించి వాక్సిన్ వేస్తారు.హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి మరియు సంగారెడ్డి జిల్లాల్లో ఈ కార్యక్రమం మరో రోజు పొడిగించి జూలై 1 వరకు నిర్వహించబడాతయని ఈ సందర్భంగా తెలిపారు.5 సంవత్సరాల లోపు పిల్లలకు ఇదివరకే వ్యాక్సిన్ వేయించినప్పటికీ,భద్రత కోసం తప్పనిసరిగా ఈ బైవాలెంట్ ఓరల్ పోలియో వ్యాక్సిన్ రెండు చుక్కలు వేయించాలి.ఈ కార్యక్రమంలో చిన్నారులు,వారి తల్లిదండ్రులు,ఆశా వర్కర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు

### పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 28 :** దేశ వ్యాప్త పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిహెచ్ఎంసి కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా పాల్గొని.. చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఐదు సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి విధిగా పోలియో చుక్కలు వేయించాలని ఆయన కోరారు. పోలియో రహిత దేశంగా మార్చడమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు బిక్షపతి, పృథ్వీరాజ్, అశోక్, వెంకటేష్, షకీల్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలి : సర్పంచ్ డీఎస్ కళావతి

### ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా కృషి చేయాలి...



హైదరాబాద్ పల్స్ జూన్ 28, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి : డోర్నకల్ మండలం ములకలపల్లి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)లో ఐదేళ్లలోపు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసే ప్రత్యేక కార్యక్రమాన్ని ఆదివారం గ్రామ సర్పంచ్ డీఎస్ కళావతి జగదీష్ ప్రారంభించారు. తొలి చిన్నారికి పోలియో చుక్కలు వేయించి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ డీఎస్ కళావతి జగదీష్ మాట్లాడుతూ, పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం చేపడుతున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతి కుటుంబం బాధ్యతగా తీసుకోవాలని కోరారు. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం ద్వారా భవిష్యత్తులో వికలాంగత్వం వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని తెలిపారు. గ్రామంలోని ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు వేయించకుండా మిగిలిపోకుండా ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది సమన్వయంతో ఇంటింటికీ వెళ్లి సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. తల్లిదండ్రులు అపోహలను పక్కనపెట్టి తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని విజ్ఞప్తి చేశారు. పిల్లల ఆరోగ్య పరిరక్షణే సమాజ అభివృద్ధికి బలమైన పునాది అని పేర్కొంటూ, పోలియో రహిత భారత నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బారా షహీద్ దర్గాలో కాంగ్రెస్ మైనార్టీ నాయకుడు మహమ్మద్ ఫరీద్ ప్రత్యేక ప్రార్థనలు....

### డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్ర నాయక్ కు మంత్రి పదవి రావాలని ప్రార్థనలు....



హైదరాబాద్ పల్స్ జూన్ 28, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరు నగరంలో అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న బారా షహీద్ దర్గా రొట్టెల పండుగలో మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు మహమ్మద్ ఫరీద్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దర్గా పవిత్ర ప్రాంగణంలో చాదర్ సమర్పించి, ప్రత్యేక దువాల్లో పాల్గొన్న అనంతరం సంప్రదాయానికి అనుగుణంగా స్వర్ణాల చెరువులో రొట్టెలను సమర్పించారు. ఈ సందర్భంగా డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్‌కు రాష్ట్ర మంత్రివర్గంలో మంత్రి పదవి లభించాలని, ఆయన నాయకత్వంలో నియోజకవర్గం మరింత అభివృద్ధి సాధించాలని ప్రత్యేకంగా ప్రార్థించారు. అలాగే ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని, రాష్ట్రంలో సామరస్యం, అభివృద్ధి, సంక్షేమం మరింత బలోపేతం కావాలని దైవాన్ని వేడుకున్నారు. ప్రజాప్రతినిధులు ప్రజలకు అంకితభావంతో సేవలందించే శక్తిని ప్రసాదించాలని కోరుతూ ప్రత్యేక దువాలు చేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ ఫరీద్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా పేరుపొందిన బారా షహీద్ దర్గా రొట్టెల పండుగ మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తోందన్నారు. అన్ని మతాల ప్రజలు ఒకే వేదికపై కలిసి ప్రార్థనలు చేయడం ఈ ఉత్సవం గొప్పతనమని పేర్కొన్నారు. విశ్వాసంతో చేసే ప్రార్థనలు ఫలిస్తాయనే నమ్మకంతో ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్‌కు మంత్రి పదవి లభించాలని మొక్కుకున్నట్లు ఫరీద్ తెలిపారు.

## పటాన్చెరులో పల్స్ పోలియో కార్యక్రమం

### 0-5 ఏళ్ల చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిన్న ముదిరాజ్



హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 28, పటాన్ చెరు: పటాన్చెరు డివిజన్ పరిధిలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిన్న ముదిరాజ్ పాల్గొని 0 నుంచి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలియో నిర్మూలనలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని అన్నారు. 0 నుంచి 5 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. పోలియో రహిత సమాజ నిర్మాణం కోసం ప్రభుత్వం చేపడుతున్న ఆరోగ్య కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఆర్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో గణవేష్ ధారి యువ సాంఘిక్ కార్యక్రమం.....

### జేఎన్‌టీయూహెచ్ యూనివర్సిటీ గ్రౌండ్‌లో నిర్వహణ....



హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 28, కూకట్పల్లి ప్రతినిధి : ఆర్.ఎస్.ఎస్.గణవేష్ ధారి యువ సాంఘిక్ కార్యక్రమం జే.ఎన్.టీయూ.హెచ్ యూనివర్సిటీ గ్రౌండ్‌లో ఆదివారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 69 మంది స్వయంసేవకులు పాల్గొన్నారు.కేపీహెచ్‌బీ నగర కార్యవాహ రఘువీర్ జీ,సహ కార్యవాహ నరేష్ జీ,బౌద్ధిక్ ఫణి జీ, అలాగే జేఎన్‌టీయూ ముఖ శిక్షక్ రాముడు,స్వయం సేవకులు చల్ల రామకృష్ణ, పితాని సందీప్, జయరామ్, మనోజ్, మణి తదితర స్వయంసేవకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా యువత దేశభక్తి, క్రమశిక్షణ,సేవాభావంతో సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## ఓల్డ్ బోయిన్పల్లి ప్రాంత ఎల్.బీ నగర్ సమస్యలు పరిష్కరించాలి

### కూకట్పల్లి ఎమ్మెల్యేకు ఎల్. బి.నగర్ సంక్షేమ సంఘం వినతి....

హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 28, కూకట్పల్లి ప్రతినిధి : ఓల్డ్ బోయిన్‌పల్లిలోని లాల్ బహదూర్ నగర్ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు కాలనీలో నెలకొన్న పలు ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ,రాత్రి వేళల్లో కొందరు గంజాయి సేవిస్తూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ మహిళలు, స్థానికులను భయాందోళనలకు గురిచేస్తున్నారని,అలాంటి వారిపై పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే గతంలో ఓల్డ్ బోయిన్‌పల్లి నుండి మెహదీపట్నం వరకు నడిచిన 49ఎం, 26ఎం బస్సు సర్వీసును నిలిపివేయడంతో విద్యార్థులు, ఉద్యోగులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రాణిగంజ్--1 డిపో అధికారులతో మాట్లాడి ఆ బస్సు సర్వీసును యథావిధిగా పునరుద్ధరించాలని ఎమ్మెల్యేను విజ్ఞప్తి చేశారు.నీటి సరఫరా శాఖ అధికారులు రెండు సంవత్సరాలకు ఒకసారి భారీ మొత్తంలో నల్లా బిల్లులు వసూలు చేయడం వల్ల ప్రజలపై ఆర్థిక భారం పడుతోందని, ప్రతి ఇంటికి నల్లా మీటర్లు అమర్చి ప్రతినెలా బిల్లులు వసూలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.అదేవిధంగా ఎల్‌బీ నగర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. ఈ నాలుగు ప్రధాన సమస్యలపై సంబంధిత శాఖలతో సమన్వయం చేసి త్వరితగతిన పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును కోరారు.ఈ కార్యక్రమంలో లాల్ బహదూర్ నగర్ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎ. లూయిస్, ఉపాధ్యక్షుడు రాజేశ్వర్ (నిరంజన్), ప్రధాన కార్యదర్శులు సతీష్ గౌడ్, రామేశ్వర్, సంయుక్త కార్యదర్శులు సింహం, భాస్కర్, కోశాధికారులు బాలకృష్ణ, వేణు, ఆర్గనైజింగ్ కార్యదర్శులు వినయ్, శివశంకర్, సలహాదారులు యాదగిరి, ఉమాపతి, మురళి, శంకరయ్య, బిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.





# అయోధ్య చోరీ పై ట్రస్ట్ కు ముందే తెలుసా ?
# పోలీసులకు ఫిర్యాదు ఎందుకు చేయలేదు ?

హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 28, సెంట్రల్ డెస్క్ :
అయోధ్య రామ్ మందిర్ విరాళాల చోరీ కేసులో రోజుకో కొత్త మలుపు వెలుగులోకి వస్తోంది. ఆలయ ట్రస్ట్‌కు ఈ చోరీ వ్యవహారం ముందే తెలిసినప్పటికీ, అధికారికంగా పోలీసులకు ఫిర్యాదు చేయడంలో ఎందుకు జాప్యం జరిగిందనే అంశం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. జూన్ 7న ఈ వ్యవహారం ప్రజల్లోకి రాకముందే, జూన్ 5నే ట్రస్ట్ ప్రతినిధులు పోలీసులతో కలిసి నిందితుడు అవినాష్ శుక్లా నివాసంలో సోదాలు చేసినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది.

**అయోధ్య చోరీ ట్రస్ట్ కు ముందే తెలుసా ?**

ఈ అనధికారిక సోదాల్లో పెద్ద ఎత్తున నగదు రికవరీ అయినప్పటికీ, అప్పట్లో ట్రస్ట్ ఎలాంటి అధికారిక ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. దీనికి బలం చేకూరుస్తూ ఒక సీసీటీవీ దృశ్యం కూడా సామాజిక మాధ్యమాల్లో చర్చనీయాంశమైంది. అందులో పోలీసులు నిందితుడిని వాహనంలోకి తీసుకెళ్తుండడం, అతని చేతిలో నగదుతో కూడిన నల్లటి బ్యాగ్ ఉండడం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ వీడియో విశ్వసనీయత ఇంకా నిర్ధారణ కావాల్సి ఉంది.

**ఎస్ఐటీ దర్యాప్తులో షాకింగ్ అంశాలు**

ఈ మొత్తం వ్యవహారంపై ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం (ఎస్ఐటీ) విరాళాల నిర్వహణలో ఉన్న కీలక లోపాలను గుర్తించింది. ఆలయంలో నగదు నిర్వహణ, ఉద్యోగుల వెరిఫికేషన్, అలాగే సీసీటీవీల పర్యవేక్షణలో తీవ్ర నిర్లక్ష్యం జరిగినట్లు ఎస్ఐటీ తన నివేదికలో పేర్కొంది. విరాళాలను పర్యవేక్షించే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రైవేట్ ఏజెన్సీ ద్వారా నియమించిన కొందరు సిబ్బందికి, ట్రస్ట్ ఉన్నతాధికారులతో సంబంధాలు ఉన్నట్లు కూడా ఆరోపణలు వస్తున్నాయి.



**రాజకీయ ప్రకంపనలు**

ఈ విరాళాల అక్రమాల అంశం కాస్తా ఉత్తరప్రదేశ్ రాజకీయాలను వేడెక్కించింది. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పదేపదే అయోధ్యను సందర్శిస్తున్నప్పటికీ ఇలాంటి అక్రమాలు జరగడం విచారకరమని సమాజ్ వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ విమర్శించారు. దీనిపై విశ్వహిందూ పరిషత్ (వీహెచ్‌పీ) అంతర్జాతీయ అధ్యక్షుడు ఆలోక్ కుమార్ స్పందిస్తూ, 2027 అసెంబ్లీ ఎన్నికలలో రాజకీయ లాభం కోసమే ప్రతిపక్షాలు ఈ వివాదాన్ని తవ్వుతున్నాయని, అయితే తప్పు చేసిన వారిని ప్రభుత్వం తప్పకుండా శిక్షిస్తుందని స్పష్టం చేశారు.

**పోలీసుల దర్యాప్తు ముమ్మరం**

ఈ కేసులో పోలీసులు ఇప్పటికే ఎనిమిది మంది నిందితులను అరెస్ట్ చేసి, స్థానిక మేజిస్ట్రేట్ సమక్షంలో వారి ఇళ్లలో సోదాలు నిర్వహించారు. కోర్టు వారికి జూన్ 29 వరకు జ్యుడీషియల్ కస్టడీ విధించింది. కోట్లాది మంది భక్తుల నమ్మకంతో ముడిపడి ఉన్న రామ్ మందిర్ ఆలయ వ్యవహారంలో సమగ్రమైన, పారదర్శకమైన దర్యాప్తు జరిపి త్వరలోనే దోషులను కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# బెంగాల్ ఫార్ములాతో తెలంగాణలో బీజేపీ
# 'డబుల్ ఇంజిన్' వ్యూహం.. కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు బిగ్ వార్నింగ్!

హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 28, తెలంగాణ బ్యూరో :
పశ్చిమ బెంగాల్ ఘన విజయం స్ఫూర్తితో తెలంగాణలో అధికారమే లక్ష్యంగా దూసుకెళ్లాలని భారతీయ జనతా పార్టీ వ్యూహాలు రచిస్తోంది. ఆదివారం హైదరాబాద్ నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జరిగిన బూత్ అధ్యక్షుల సమ్మేళనంతో పాటు, వర్చువల్‌గా 8 జిల్లాల పార్టీ కార్యాలయాల ప్రారంభోత్సవం సందర్భంగా బీజేపీ అగ్రనేతలు కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ శ్రేణులు అనుసరించాల్సిన కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు.

**బెంగాల్ స్ఫూర్తి.. టార్గెట్ తెలంగాణ**

ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్ సహా 8 జిల్లాల బీజేపీ కార్యాలయాలను వర్చువల్‌గా ప్రారంభించిన పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. "ప్రజా పోరాటాల ద్వారానే రాష్ట్రంలో అధికారంలోకిరాగలం. పశ్చిమ బెంగాల్‌లో కార్యకర్తల కృషితోనే బీజేపీ ఘన విజయం సాధించింది. అదే స్ఫూర్తితో తెలంగాణ లోనూ పోరాడాలి" అని ఆయన పిలుపునిచ్చారు. నాటి తెలంగాణ ఉద్యమంలో సుష్మా స్వరాజ్ పాత్రను గుర్తు చేసిన ఆయన, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి డబుల్ ఇంజిన్ సర్కార్ రావాల్సిన అవసరం ఉందన్నారు.

**హైదరాబాద్ మా అడ్డా.. రియల్ ఎస్టేట్ కేంద్రంగా మార్చారు**

హైదరాబాద్ ఎప్పటికీ బీజేపీ అడ్డానే అని.. బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం కలిసి వచ్చినా తమను అడ్డుకోలేరని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు స్పష్టం చేశారు. "గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో భారీ వర్షాలకు హైదరాబాద్ మునిగిపోతే, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో చిన్న వర్షానికే రోడ్లన్నీ జలమయం అవుతున్నాయి" అని ఆయన మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి.. జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మల్కాజిగిరి ప్రాంతాలను కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపార కేంద్రాలుగా మార్చేశారని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు.

**అక్రమ ఓట్లపై నిఘా.. ఎంఐఎంతో కుమ్మక్కు**

ఎస్ఐఆర్ ప్రక్రియపై కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని రాంచందర్ రావు విమర్శించారు. ఎంఐఎం నేతలు.. రోహింగ్యాలు, అక్రమ బంగ్లాదేశీయుల ఓట్లతో పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని, ఇలాంటి ఫేక్ ఓట్ల పట్ల బూత్ స్థాయి కార్యకర్తలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు.



**మున్సిపల్, అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా**

రాబోయే మున్సిపల్ కార్పొరేషన్, అసెంబ్లీ ఎన్నికలను టార్గెట్ చేసుకుని ప్రతి కార్యకర్త గ్రౌండ్ లెవెల్‌లో పనిచేయాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సూచించారు. "కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో దారుణంగా విఫలమయ్యాయి. నిరుద్యోగ భృతి, రైతు భరోసా, మహిళలకు ఆర్థిక సాయం, పంటల బోనస్ అన్నీ గాలికి వదిలేశారు" అని ఆయన దుయ్యబట్టారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అప్పులపాలు చేశారని విమర్శించిన కిషన్ రెడ్డి.. రాబోయే మూడు కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రతీ పోలింగ్ బూత్‌లో బీజేపీ జెండా ఎగరాలని క్యాడర్‌కు దిశానిర్దేశం చేశారు.

# రేవంత్.. దమ్ముంటే అసెంబ్లీ రద్దు చెయ్,
# ఎన్నికల్లో తేల్చుకుందాం: హరీశ్ రావు స్ట్రాంగ్ కౌంటర్

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 28, తెలంగాణ బ్యూరో:**
తెలంగాణ రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. నల్లగొండ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సిద్దిపేటలో జరిగిన బూత్ లెవల్ ఏజెంట్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌కు దమ్ముంటే ఇప్పుడే అసెంబ్లీని రద్దు చేసి ముందస్తు ఎన్నికలకు రావాలని సవాల్ విసిరారు. పరిపాలనను గాలికి వదిలేసి, తన ఎత్తు గురించి, భౌతిక రూపం గురించి దిగజారి మాట్లాడుతున్నారని ఆయన మండిపడ్డారు.

**ముందస్తుకు సై.. ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుందాం**

మా ఎమ్మెల్యేలను లాక్కొని ప్రగల్భాలు పలకడం కాదని, దమ్ముంటే వాళ్లతో రాజీనామా చేయించి ఎన్నికల బరిలోకి రావాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. "2034 దాకా కుర్చీ నాదే అని పగటికలలు కనడం కాదు.. నీ పాలనపై అంత నమ్మకం ఉంటే ఇప్పుడే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి ఎలక్షన్ కి రా.. జనం ఎవరిని ఉప్పుపాతర వేస్తారో చూసుకుందాం" అని ఘాటుగా స్పందించారు.

కుర్చీ కదులుతోందన్న భయం పట్టుకుంది

పాలకుడిగా ఉన్నవాడు ప్రతిపక్షాలను తిడుతూ కాలం వెళ్లబుచ్చడం కరెక్ట్ కాదని హరీశ్ రావు హితవు పలికారు. మహిళలకు రూ.2500, స్కూటీ, తులం బంగారం, రూ.4000 పెన్షన్, 2 లక్షల ఉద్యోగాలు.. వంటి ఆరు గ్యారెంటీల గురించి మాట్లాడటం చేతకాకనే బీఆర్ఎస్‌ను టార్గెట్ చేస్తున్నారని విమర్శించారు. "నీకు కుర్చీ కదులుతోందన్న భయం పట్టుకుంది. అందుకే నిద్రలోనూ కేసీఆర్, కేటీఆర్, నన్నే కలవరిస్తూ రోజూ బీఆర్ఎస్ నామస్మరణ చేస్తున్నావు" అని ఎద్దేవా చేశారు.

**ఎత్తు కాదు.. బుద్ధి పొట్టిది**

రేవంత్ రెడ్డి తన ఆరడుగుల ఎత్తు గురించి మాట్లాడుతున్నారని, తాను లేదా జగదీశ్ రెడ్డి పొట్టిగా ఉంటే ఏంటని హరీశ్ రావు ప్రశ్నించారు. "ప్రజలకు సేవ చేయడంలో, అభివృద్ధి చేయడంలో మేమెప్పుడూ పొడుగుగానే ఉన్నాం. రేవంత్ రెడ్డి నీ మనసు, ఆలోచన, నీ బుద్ధి పొట్టిది కాబట్టే ఇలా మాట్లాడుతున్నావు" అని స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.
సింగరేణి టెండర్లు, ఎస్ఎల్‌బీసీ పై పచ్చి అబద్ధాలు
సింగరేణి టెండర్ల గురించి రేవంత్ పచ్చి అబద్ధాలు ఆడుతున్నారని హరీశ్ రావు ఆరోపించారు. సైట్ విజిట్ సర్టిఫికెట్ ఇచ్చి, తన బావమరిది సృజన్ రెడ్డికి చెందిన శోధా కన్‌స్ట్రక్షన్‌కు టెండర్ కట్టబెట్టింది నిజం కాదా? అని నిలదీశారు. అలాగే, ఎస్ఎల్‌బీసీ



టన్నెల్‌లో బీఆర్ఎస్ 12 కిలోమీటర్లు తవ్వితే.. కాంగ్రెస్ 12 మీటర్లు తవ్వలేక 8 మంది అమాయక కార్మికులను బలితీసుకుందని ఆవేదన వ్యక్తం చేశారు.

**నాడు ఉద్యమకారులపై తుపాకీ గురిపెట్టింది నువ్వే కదా?**

తెలంగాణ ఉద్యమం గురించి, త్యాగాల గురించి రేవంత్ రెడ్డి మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించినట్లే ఉంటుందని హరీశ్ రావు విమర్శించారు. "ఉద్యమకారులపై తుపాకీ గురిపెట్టి, సోనియాను 'బలిదేవత' అన్న నువ్వా.. లాఠీదెబ్బలు తిని 300 కేసులు ఎదుర్కొన్న మా త్యాగాల గురించి మాట్లాడేది?" అని నిలదీశారు. ఎన్ని కేసులు పెట్టినా, ఎంత ఇబ్బంది పెట్టినా తెలంగాణ హక్కుల కోసం అడుగడుగునా ప్రశ్నిస్తూనే ఉంటామని ఆయన స్పష్టం చేశారు.

# పాకిస్థాన్ కు భారత్ మాస్ వార్నింగ్... వేలు చూపిస్తే..?



హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 28, సెంట్రల్ బ్యూరో:
పాకిస్థాన్ లోని సింధ్ రేంజర్స్ కార్యాలయం వద్ద భారీ పేలుడు సంభవించింది. పేలుడు పదార్థాలతో నిండిన ఓ వాహనం కార్యాలయం భవంతిని ఢీ కొట్టడంతో పేలుడు జరిగింది. ఈ బ్లాస్ట్ అనంతరం కాల్పులు జరిగాయి. ఈ ఉగ్రదాడిలో నలుగురు పాకిస్థాన్ సైనికుల మృతి చెందగా.. మరో ఆరుగురు ఉగ్రవాదులు హతం అయ్యారు. అయితే ఈ ఘటనపై పాకిస్థాన్ కీలక ఆరోపణలు చేసింది. కరాచీ ఉగ్రదాడి వెనక భారత్ హస్తం ఉందని ఆరోపణలు చేసింది. అయితే తాజాగా పాకిస్థాన్ ఆరోపణలను భారత్ తిప్పికొట్టింది. ఇతరులపై నిందలు వేయడానికి బదులుగా పాకిస్థాన్ లోని ఉగ్రవాదులను నిర్మూలించాలని హితవు పలికింది. ఇదే విషయంపై భారత విదేశాంగ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ పాకిస్థాన్ పై మండిపడ్డారు. ఇటీవల జరిగిన కరాచీ ఉగ్రదాడిని భారత్ తో ముడిపెడుతూ వస్తున్న పాకిస్థాన్ రిపోర్ట్స్ ను చూశాము. ఈ ఆరోపణలు నిరాధారమైనవి. మేము ఆ ఆరోపణలను ఖండిస్తున్నాం. ఇతరులపై వేలు చూపించడం మానేసి.. పాకిస్థాన్ ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఆ దేశంలోని టెర్రర్ మౌలిక సదుపాయాలను ధ్వంసం చేయాలి. ఉగ్రవాదంపై ఆధారపడటాన్ని వదిలించుకోవాలి" అని భారత విదేశాంగ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు. అంతకుముందు కరాచీ ఉగ్ర దాడిపై పాకిస్థాన్ ఇంటీరియర్ మంత్రి మోసిన్ నక్వీ షాకింగ్ కామెంట్స్ చేశారు. ఈ దాడి వెనక భారత్ ఉందని నిరాధారమైన ఆరోపణలు చేశారు. దాంతో తాజాగా పాకిస్థాన్ ఆరోపణలకు భారత్ ధీటుగా బదులిచ్చింది. మరోవైపు పాకిస్థాన్ లోని కరాచీ ఉగ్రదాడికి తామే బాధ్యులమని తెహ్రీక్-ఎ-తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) నుంచి విడిపోయిన 'జమాత్-ఉల్-అహ్రార్' అనే ఉగ్రవాద సంస్థ ప్రకటించుకుంది. ఇక ఈ ఉగ్ర దాడిపై సింధ్ ముఖ్యమంత్రి సయ్యద్ మురాద్ అలీ షా తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరపాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ఇక భారత్- పాకిస్థాన్ మధ్య గతేడాది పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సింధూర్ తర్వాత సంబంధాలు మరింతగా క్షీణించిన విషయం తెలిసిందే. పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది టూరిస్టులను చంపినందుకు ప్రతీకారంగా పాకిస్థాన్, పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్ లోని ఉగ్రస్థావరాలపై భారత్ ఆపరేషన్ సింధూర్ చేపట్టింది.

# తెలంగాణా, ఏపీ మీదుగా 16వేలకే కాశీ, అయోధ్య, బైద్యనాథ్ క్షేత్రాలకు ప్రత్యేక రైలు.. త్వరపడండి!



హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 28, తెలంగాణ బ్యూరో :
ఏపీ, తెలంగాణా వాసులకు సూపర్ న్యూస్.. ఉత్తర భారతదేశ పుణ్య క్షేత్రాలను దర్శించాలి అనుకునే వారికి ఐఆర్ సీటీసీ ఒక శుభవార్త చెప్పింది. దేశంలోని ముఖ్యమైన పుణ్యక్షేత్రాలను తక్కువ ఖర్చులో సందర్శించాలనుకునే భక్తులకు ఐఆర్‌సీటీసీ మంచి అవకాశం కల్పించింది. అయోధ్య – కాశీ: పుణ్యక్షేత్ర యాత్ర విత్ బైద్యనాథ్ ధామ్ అనే పేరుతో భారత్ గౌరవ్ ప్రత్యేక పర్యాటక రైలును నడపనుంది.
**9 రాత్రులు, 10 పగళ్ల యాత్ర అయోధ్య – కాశీ:** పుణ్యక్షేత్ర యాత్ర విత్ బైద్యనాథ్ ధామ్
జులై 4, 2026న సికింద్రాబాద్ నుంచి ఈ రైలు బయలుదేరుతుంది. 9 రాత్రులు, 10 పగళ్ల యాత్రలో కాశీ (వారణాసి), అయోధ్య, ప్రయాగ్‌రాజ్, బైద్యనాథ్ ధామ్ వంటి ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రాలను సందర్శించవచ్చు. ఈ యాత్రలో భాగం తీసుకోవాలనుకునే వారు సికింద్రాబాద్‌తో పాటు చర్లపల్లి, కాజీపేట, వరంగల్, ఖమ్మం, విజయవాడ, గుడివాడ, భీమవరం, తణుకు, నిడదవోలు, రాజమండ్రి, సామర్లకోట, తుని, దువ్వాడ, పెందుర్తి, విజయనగరం స్టేషన్లలో రైలు ఎక్కవచ్చు.

**యాత్ర షెడ్యూల్ ఇలా**

మొదటి రెండు రోజులు: సికింద్రాబాద్ నుంచి బయలుదేరి తెలుగురాష్ట్రాల స్టేషన్లగుండా ప్రయాణం.
మూడవ రోజు:లి గయ చేరుకుని విష్ణుపాద దేవాలయం సందర్శన.
నాలుగు, ఐదు రోజులు:వారణాసి (కాశీ విశ్వనాథ్, విశాలాక్షి, అన్నపూర్ణ, సారనాథ్) మరియు గంగా హారతి.
**ఆరవ రోజు:** అయోధ్యలో రామమందిరం, హనుమాన్ గఢి.
**ఏడవ రోజు:** ప్రయాగ్‌రాజ్‌లో త్రివేణి సంగమం.
**ఎనిమిదవ రోజు:** బైద్యనాథ్ ధామ్ దర్శనం.
**తొమ్మిది, పది రోజులు:** తిరిగి సికింద్రాబాద్ చేరుకోవడం.
**ప్యాకేజీ ధరలు:**
స్లీపర్ క్లాస్ కు పెద్దలకు రూ.16,400, పిల్లలకు (5–11 ఏళ్లు) రూ.15,300 గా ఉంది.
3 ఏసీకి పెద్దలకు రూ.25,500, పిల్లలకు రూ.24,200 చార్జీలు ఉన్నాయి.
2 ఏసీకి పెద్దలకు రూ.33,200, పిల్లలకు రూ.31,500గా ఉన్నాయి.
భారతీయ సంస్కృతి మరియు ఆధ్యాత్మికతను ప్రోత్సహించేలా యాత్ర
ప్యాకేజీలో రైలు ప్రయాణం, హోటల్ వసతి, భోజనాలు, ట్రావెల్ ఇన్సూరెన్స్ ఉంటాయి. ఇది తక్కువ ఖర్చుతో పుణ్యక్షేత్రాలను సందర్శించే అపూర్వ అవకాశం. మరిన్ని వివరాలు మరియు బుకింగ్ కోసం ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్ లేదా సంప్రదించవచ్చు. ఈ టూర్ ద్వారా భక్తులు ఆధ్యాత్మిక ప్రయాణం చేసి, మంచి అనుభవం పొందవచ్చు. ఐఆర్‌సీటీసీ ఇలాంటి ప్యాకేజీలతో భారతీయ సంస్కృతి మరియు ఆధ్యాత్మికతను ప్రోత్సహిస్తోంది.

Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editor's Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse23@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.